తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

30 ఏళ్ళ ప్రస్థానం వార్త 30 వార్షికోత్సవం 1996 - 2026

మారప్పల్లిలో వ్యక్తి దారుణ హత్య!

-నాటు తుపాకితో కాల్పులు-భూ వివాదాలే కారణమా?

మృతి చెందిన శ్రీనివాసులు

పెద్దపంజాణి ఆగస్టు 7 ప్రభాతవార్త: పెద్దపంజాణి మండలం వీరప్పల్లి పంచాయతీ మారప్పల్లె గ్రామంలో ఓ వ్యక్తి దారుణహత్యకు గురైన సంఘటన కలకలం రేకెత్తించింది. గుర్తు తెలియని దుండగులు ఆ వ్యక్తిని నాటుతుపాకీతో కాల్చిచంపినట్లు గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన వ్యక్తికి భూవివాదాలు ఉండటమే కారణమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా..మారప్పల్లి గ్రామంలో మేకల రెడ్డెప్ప కుటుంబం నివసించేది. మేకల రెడ్డెప్ప కుమారుడు శ్రీనివాసులు(50) ఉన్నాడు ఇతను వ్యవసాయం చేసుకుంటూ తన కుటుంబీకులతో కలసి గ్రామంలోనే నివాసం ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం తన పొలానికి కొంత దూరంలో మేకల రెడ్డెప్ప కుమారుడు శ్రీనివాసులు రక్తపు మడుగులో పడి ఉండటాన్ని అతని భార్యగుర్తించి కేకలువేసి విషయాన్ని గ్రామస్థులకు తెలిపింది. శ్రీనివాసులు మృతదేహానికి దగ్గరలోనే నాటుతుపాకి పడిఉన్నది. దీంతో ఎవ్వరోకావాలనే శ్రీనివాసులును హతమార్చి ఉంటారని శ్రీనివాసులు కుటుంబీకులు పేర్కొన్నారు. కాగా ఇదివరకే శ్రీనివాసులు కుటుంబం అతని దాయాధులు కుటుంబాల మద్య భూ తగాదాలు ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే 15 నెలల క్రితం శ్రీనివాసులు తండ్రి మేకల రెడ్డెప్పను సైతం అనుమానాస్పద రీతిలో మృతిచెందిన విషయాన్ని కుటుంబీకులు గుర్తు చేశారు. కాగా విషయం తెలుసుకున్న డిఎస్పీ దేగల ప్రభాకర్, సిఐ పరశురాముడు, ఎస్సై సురేష్‌బాబులు సంఘటనాస్థలికి చేరుకుని సంఘటన జరిగిన తీరును పరిశీలించారు. కాగా శ్రీనివాసులు కుటుంబీకులు శుక్రవారం రాత్రి గడచినా మృతదేహాన్ని కదలనివ్వలేదు. ఈ విషయంగా తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. దీంతో గ్రామంలో కొంత ఉద్రిక్తత ఏర్పడింది. నిందితులను గుర్తించి వారిని శిక్షించాలని అంతవరకు అంత్రక్రియలకు తాము అంగీకరంచేదిలేదని శ్రీనివాసులు కుటుంబ సభ్యులు తేల్చి చెప్పారు. దీంతో గ్రామంలోకొంత ఉద్రిక్తత నెలకొంది. పూర్తి విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

విబిజి రామ్‌జీ చట్టం ద్వారా...

ప్రతి కుటుంబానికి 125 రోజులు ఉపాధి

- డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్

విబిజీ రామ్‌జీ అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పిడి రవికుమార్

చిత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: వికసిత్ భారత్ జి రామ్‌జీ చట్టం ద్వారా ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రతి గ్రామీణ కుటుంబానికి 125 రోజుల వేతన ఉపాధి హామీ కచ్చితంగా అమలు చేస్తామని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్ అన్నారు. కలెక్టరేట్‌లోని డ్వామా కార్యాలయ సమావేశభవనంలో శుక్రవారం డ్వామా పిడి రవికుమార్ పంచ సమ్మేళనంలో భాగంగా జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు విబిజి రామ్‌జీ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డ్వామా పిడి రవికుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు సమగ్ర అభివృద్ధిని సాధించడానికి అన్ని శాఖలు కలసి పని చేయాలని, విబిజీ రామ్‌జీ పథకంపై గ్రామసభ సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకుని సామర్థ్యాంను బలోపేతం చేసుకోవాలన్నారు. గ్రామానికి ఉపయోగపడే విధంగా చెరువులు, రహదారులు, పంట కాలువలు, వర్షపునీటి సంరక్షణ, పాఠశలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మౌళిక సదుపాయాలు అభివృద్ధి చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. సామాజిక తనిఖీ ద్వారా పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల భాగస్వామ్యం సమర్థవంతమైన పాలనను నిర్ధారించ వచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడి సునీల్‌కుమార్, జడ్పీటిసీలు, ఎంపిపిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ రాజీనామా చేసే వరకు...

ఉధృతంగా ఉద్యమం

- వైకాపా రిలే-నిరాహారదీక్షలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి

చిత్తూరులో జరిగిన రిలే నిరాహారదీక్షల్లో పాల్గొని మాట్లాడుతున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి

చిత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: డిఎస్సీలో జరిగిన అక్రమాలపై వైకాపా ఎదో నాలుగు రోజులు రిలే నిరాహారదీక్షలు చేస్తోంది. 10వ తేదీ జరిగే ర్యాలీలో డిఎస్సీలో జరిగిన అక్రమాలకు తెరపడుతుందని కూటమి ప్రభుత్వం భావిస్తే అది మూర్ఖత్వం అవుతుందని డిఎస్సీ అక్రమాలపై బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసే వరకు ఈ ఉద్యమంను వైకాపా వివిధ రూపాల్లోకి తీసుకెళ్ళడానికి సిద్ధంగా వుందని మాజీ మంత్రి, వైకాపా సీనియర్ నాయకులు, రాయలసీమ రీజినల్ వైకాపా కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. చిత్తూరు పాత బస్టాండ్ ఎదుటు చిత్తూరు వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న రిలే నిరాహారదీక్షలో శుక్రవారం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డిలు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైకాపా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసిన తరహాలోనే రాష్ట్రంలో డిఎస్సీలో జరిగిన అ క్రమాలపై బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో వైకాపా అధ్యక్షులు, మాజీ సిఎం వైఎస్ జగన్‌పై ఆరోపణలు వస్తే అప్పటి దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సిబిఐ విచారణకు ఆదేశించారని, సాక్ష్యాధారాలతో ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను సిఎం చంద్రబాబు నాయుడు వెనక్కివేసుకురావడం దారుణమన్నారు. డిఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులను విద్యాశాఖ మంత్రి స్థాయిలో డబ్బులు తీసుకుని పోస్టింగ్స్ ఇవ్వడం సిగ్గుచేటు అని ధ్వజమెత్తారు. అలాగే శాంతియుతంగా దీక్షలు చేస్తున్న వైకాపా నాయకులపై విజయవాడలో బొండా ఉమా దాడి చేయడం హేయమైన చర్య అని, ఈ దాడిని లెక్క చేయకుండా వైకాపా నాయకులు మల్లాది విష్ణు మళ్ళీ దీక్షకు ఉపక్రమించడం వైకాపా నాయకుల మనోధైర్యంకు నిదర్శనమన్నారు. చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండేళ్ళలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. డిఎస్సీలో అర్హులైన వారిని పక్కన పెట్టి అనర్హులైన వారిని ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపిక చేయడం దారుణమన్నారు. డిఎస్సీలో జరిగిన అక్రమాలను పక్కాగా తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ పత్రికా విలేకరుల సమావేశంలో వివరించినప్పటికీ దానికి సమాధానం చెప్పని కూటమి ప్రభుత్వం చర్చకు రావాలని సవాల్ విసిరి మళ్ళీ తోకముడిచిందన్నారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతితో పాటు, 18 సంవత్సరాలు దాటిని మహిళలకు ఇస్తానన్న రూ.1,500లను ఇప్పటి వరకు ఇవ్వలేదని ఆరోపించారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసే వరకు, డిఎస్సీ బాధితులకు న్యాయం జరిగే వరకు వైకాపా పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ రిలే నిరాహారదీక్షల్లో వైకాపా నాయకులు జ్ఞానజగదీష్, కెపి శ్రీధర్, గాయత్రిదేవి, పెద్ద సంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి విజ్ఞాన గిరిపై...

కార్తికేయ దర్శనంతో తరించిన భక్తజనం

విజ్ఞానగిరిపై భక్త జన సందోహం

శ్రీకాళహస్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అను బంధంగా నిర్వహిస్తున్న విజ్ఞానగిరిపై వెలసిన సుబ్బరాయుడు దర్శనం కోసం చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వ రాలయం ఆడికృత్తిక ఉత్సవాన్ని గురువారం నిర్వహించారు. అయితే ఆడికృత్తిక శుక్రవార అని భక్తులు కదలి వచ్చారు. ండవ రోజు వేకువ జాము నుంచి కుమారస్వామి కొండపైకి భక్తులు బారులు బారులుగా కదలి వచ్చారు. అయితే ఆలయాధికారులు, పోలీసులు విసుగు చెందక సేవలందించారు. శుక్రవారం ఉదయం నుంచి కొండపైకి భక్తులు కావళ్ళతో హారోం హర అంటూ వస్తుంటే పరిసరాలు పునీతమయ్యాయి. గురువారం రాత్రి వర్షం పడటంతో భక్తులు పూర్తి స్థాయిలో దర్శనం చేసుకోలేక పోయారు.

భక్తుల తిప్పలు:

గురువారం ఆడికృత్తిక అంటూ ఆలయాధికారులు నిర్వహించటంతో పలు స్వచ్ఛంద సేవా సంస్థలు తమ సేవలు వివిధ రకాల ప్రసాదాలను అందించారు. అయితే శుక్రవారం మంచినీళ్ల ఇచ్చే దిక్కులేదు. అయితే ఈ సమస్యను గుర్తించిన ఇఒ బికె వెంకటేశులు ముందుజాగ్రత్తగా దేవస్థానం నుంచి ప్రసాదాలను ఏర్పాటు చేసారు. ఎప్పటికప్పుడు శుక్రవారం కూడా ఆలయం వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు ఎఇఒ హేమామాలిని పర్యవేక్షించారు. ముందుజాగ్రత్తగా వచ్చే భక్తులు ఓ వైపు దిగే భక్తులు మరో వైపు ఏర్పాటు చేయటంతో రద్దీ ఉన్నా దర్శనం సత్వరం జరిగింది. అంతేకాక విఐపిలకు మరో క్యూకాంప్లెక్సు ను ఏర్పాటు చేయటంతో భక్తుల దర్శనాలకు ఇబ్బంది లేకుండా సాగింది.

కిట కిట లాడిన కోనేరు:

శుక్రవారం వేకువజాము నుంచి కావళ్ళతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు తలనీలాలు సమర్పించుకొనుటకు కోనేరు వద్దకు చేరుకున్నారు. ఇక్కడ గురువారం కన్నా శుక్రవారం ఉదయం నుంచి భక్తుల తాకిడి పెరిగింది. అయితే వచ్చిన భక్తులు స్నానమాచరించటానికి చక్కగా పైపులు ఏర్పాటు చేసారు. షవర్లు ఏర్పాటు చేసారు. ఇక తలనీలాలు సమర్పించుకునే భక్తులకు ఆలస్యం అయ్యింది. వచ్చిన భక్తులకు సత్వరసుదర్శనం విషయంలో అధికారుల ప్రణాళికలు సత్ఫలితాలనిచ్చాయని చెప్పవచ్చు.

హారోం...హర నామస్మరణలతో...

మార్మోగిన గుడివంక

-శ్రీవల్లీ దేవసేన సుబ్రమణ్యస్వామిని ధర్శించుకునేందుకు -వేలాదిగా తరలి వచ్చిన భక్తులు

ప్రత్యేక అలంకరణలో స్వామివారు- స్వామిని దర్శించుకునేందుకు పోటెత్తి భక్తులు

గుడుపల్లి, ఆగష్టు 7 ప్రభాతవార్త : పచ్చిమ దారా వాహిని గా పేరుగాంచిన గుడివం శ్రీవల్లీదేవసేన సుబ్రమణ్యస్వామి ధర్శించుకునేందుకు భక్తులు లోలాదిగా తరలి వచ్చారు. కోరిన భక్తుల కోర్కెలు తీర్చుతూ భక్తుల కొంగు బంగారంగా మారిన గుడివంక శ్రీవల్లీ దేవసేన సమ్మేత శ్రీ సుబ్రమణ్యస్వామి ఏటా ఆడీకృత్తిక ఉత్సవాలలో భాగంగా ఈరోజు కావళ్ళు చెల్లించేందుకు తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ నుండి అనేక మంది భక్తులు వివిధ రకాల కావళ్ళతో తమ మొక్కులు తీర్చుకునేందుకు తరలివచ్చారు. కుప్పం నియోజక వర్గంలోని గుడుపల్లి మండలం పెద్దగొల్లపల్లి గ్రామ సమీపంలోని పచ్చని చెట్లమధ్య పచ్చిమ దారావాహిణిగా వేపమాను కొండపై పచ్చటి చెట్లమధ్య పచ్చిమ ధారావాహిణిగా పేరుగాంచిన శ్రీ వల్లీ దేవసేన సమ్మేత శ్రీ సుబ్రమణ్యస్వామి కోరిన భక్తుల కోర్కెలు తీరుస్తాడని ఈపచ్చిమ ధారావాహిణిలో స్నానమాచరించి స్వామి వారిని ధర్శించుకుంటే భక్తుల కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం, ఆడికృత్తిక ఉరస్కరించుకుని ఏటా మొక్కులు కలిగిన భక్తులుస్వామి వారికి వివిధ రూపాలతో, వివిధ ప్రధర్శనలతో తమ మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితి వీపుకు, నోట్లో శూలాలు గుచ్చుకోవడం భారీ క్రెన్‌లకు కొక్కీలతో వేలాడుతూ విన్యాసాలు చేస్తూ భక్తులు తమ భక్తిని ప్రధర్శించారు. గుడివంక శ్రీసుబ్రమణ్యస్వామి ఉత్సవాలు అంటేనే కర్నాటక, తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడకు పోటెత్తారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం దేవాలయం వారిచే ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. అలాగే కుప్పం బిఆర్‌డి ఆసుపత్రి, మరియు గుడుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వారిచే మెడికల్ క్యాంపు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇంబ్బందులు జరగకుండా ఆలయ కమిటీ భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అలాగే కుప్పం ఆర్టీసీ వారు కుప్పం నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నేతలు ఎఎంసి ఛైర్మన్ మునిరాజు, మండల అధ్యక్ష్యుడు సుబ్రమణ్యం, వాల్మీకి స్టేట్ డైరెక్టర్ బాబునాయుడు, వెంకటేష్, హేమాంబర్‌గౌడు, బేటప్పనాయుడు, సురేష్, రాజగోపాల్, రామమూర్తి, మణి, బేట్రాయప్ప, కోడెప్ప పాల్గొన్నారు.

సామాన్యులకు సొంతిల్లు వుండాలనేదే...

క్రెడాయ్ ధ్యేయం

-సొంతింటి కలసాకారం దిశగా ఎక్స్‌ఫో దోహదం-క్రెడాయ్ ఎక్స్‌ఫోలో వక్తలు

తిరుపతి, ఆగస్టు 7ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజలు సొంతింటి కలను నెరవేర్చుకునేలా క్రెడాయ్ నిర్వహిస్తున్న ఈ ఎక్స్ ఫో మరింత సద్వినియోగం కావాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. ఇప్పటికీ తిరుపతినగరం విస్తరిస్తుండటంతో ధనవంతులకేగాక సామాన్యులకు సొంతిల్లు కలిగి ఉండాలనే ఆశయం క్రెడాయ్ సేవలతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఒకే వేదికపై నమ్మకమైన, నాణ్యమైన గృహాల, స్థల ప్రాజెక్టులను పరిచయం చేయడం ఈ ఎక్స్ ఫో ప్రధాన ఉద్దేశ్యంగా ఉండటం అభినందనీ యమన్నారు. క్రెడాయ్ తిరుపతి చాప్టర్ మూడురోజుల ప్రాపర్టీ ఎక్స్ పో-2026 శుక్రవారం ఉదయం డిబిఆర్ హాస్పిటల్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ ఎక్స్ ఫోను ఎమ్మెల్యే శ్రీనివాసులు, నగరి ఎమ్మెల్యే డాక్టర్ భాను ప్రకాష్, టిటిడి బోర్డు సభ్యుడు జి. భానుప్రకాష్‌రెడ్డి, క్రెడాయ్ రాష్ట్ర చైర్మన్ బి. శ్రీనివాస్, తిరుపతి చైర్మన్ గోపీనాథ్, తిరుపతి అధ్యక్షుడు ఎం.రామ్ ప్రసాద్ రావు, కార్యదర్శి రాజేశ్‌బాబుతో కలసి ప్రారంభిం చారు. రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకమైన కొనుగోళ్లకు ప్రోత్సాహిం చేందుకు మూడురోజులు ఎక్స్ ఫోను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని కోరారు. కొనుగోలుదారుల్లో ఆత్మవిశ్వాసం కల్పించేలా బ్యాంకర్లతో కలసి స్టాల్‌లో నిర్వహించడం మరింత సంతోషకరమన్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి క్రెడాయ్ మద్దతు ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ శాశ్వత నివాసం ఉండాలని కోరు కుంటారన్నారు. క్రెడాయ్ మార్కెట్ వాస్తవాలను వెల్లడిస్తోందని వారు పేర్కొన్నారు. నగరంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్, నిర్మాణరంగ సంస్థలను ఒకేదగ్గరకు చేర్చిందన్నారు. దీనివల్ల నగరంలో ప్లాట్స్, ఇళ్ళు, విల్లాలు వంటివి కొనుగోలు చేయాలనుకునేవారికి ఒకే దగ్గర అన్ని ప్రాజెక్టుల వివరాలు లభిస్తాయని తెలిపారు. దీనివల్ల ఏ స్థాయిలో వారికైనా బెస్ట్ ఆప్షన్స్ ఎంచుకునే వీలుకలుగుతుందన్నారు. ఏవీస్వీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరితా రెడ్డి, వసుంధర కన్‌స్ట్రక్షన్స్ బిమల్ కుమార్ కేడియా, ఎండీ సతీష్ బాబు, ఎస్‌బిఐ డిజిఎం సతీష్ బాబు, ఇండియన్ బ్యాంక్ డిజిఎం హేమ మాలతి, కెనరా బ్యాంక్ జిఎం పి. చక్రవర్తి, క్రెడాయ్ సభ్యులు, స్పాన్సర్లు, బ్యాంకర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

రూ.65లక్షల ఎక్స్‌ఆర్‌డీతో...

ఎస్వీయూలో పరిశోధనలు బలోపేతం

-ఫిజిక్స్ విభాగంలో అత్యాధునిక పరికరం ప్రారంభం

ఎస్‌వియూలో పరిశోధ యంత్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

తిరుపతి విద్య, ఆగస్టు 7 ప్రభాతవార్త : ఎస్వీయూ పరిశోధన రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక అడుగు పడింది. భౌతిక శాస్త్ర విభాగంలో రూసా-2 నిధులతో రూ.65 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎక్స్ రే డిఫ్రాక్షన్ (ఎక్స్ ఆర్‌డీ) స్పెక్ట్రోమీటర్‌ను శుక్రవారం ఉపకులపతి ప్రొఫెసర్ టి. నరసింగరావు ప్రారంభించారు. ఈ పరికరం అందుబాటులోకి రావడంతో మెటీరియల్ సైన్స్, నానో టెక్నాలజీ, ఘనస్థితి భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, ఫార్మాస్యూటికల్స్ తదితర రంగాల్లో ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఎస్వీయూలో మరింత ఊతం లభించనుంది. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ టి. నరసింగరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిశోధనలను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలంటే అత్యాధునిక సాంకేతిక పరికరాల ఏర్పాటు అత్యంత అవసరమని అన్నారు. నాణ్యమైన పరిశోధనలు, అంతర్జాతీయ జర్నళ్లలో ప్రచురణలు, పేటెంట్ల సాధనలో ఇటువంటి సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎస్వీయూను అత్యున్నత పరిశోధనా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తున్నామని తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. భూపతి నాయుడు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో పరిశోధనా వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడానికి ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఈ ఎక్స్ ఆర్‌డీ యంత్రాన్ని ఫిజిక్స్‌తో పాటు ఇతర శాస్త్ర విభాగాల పరిశోధకులు కూడా వినియోగించుకుని నాణ్యమైన పరిశోధనా ఫలితాలు సాధించాలని సూచించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. పద్మావతి మాట్లాడుతూ విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడంలో ఇటువంటి అధునాతన పరికరాల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. సైద్ధాంతిక పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మక నైపుణ్యాలతో అనుసంధానించుకునేందుకు ఈ సదుపాయం ఉపయోగపడుతుందని చెప్పారు. ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ బి. దేవప్రసాదరాజు మాట్లాడుతూ ఎక్స్ రే డిఫ్రాక్షన్ సాంకేతికత ద్వారా వివిధ పదార్థాల స్ఫటిక నిర్మాణం, నిర్మాణ లక్షణాలు, భౌతిక ధర్మాలను అత్యంత కచ్చితత్వంతో విశ్లేషించవచ్చని వివరించారు. మెటీరియల్ సైన్స్, నానో టెక్నాలజీ, ఘనస్థితి భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, ఫార్మాస్యూటికల్స్ తదితర రంగాల్లో పరిశోధనలకు ఈ పరికరం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూసా సీఈవో వంశీ రాయల్, జపాన్‌కు చెందిన ఐఆర్ టెక్ కంపెనీ ప్రతినిధులు ప్రణబ్, శేషగిరి గుప్తా, ఫిజిక్స్ విభాగ అధ్యాపకులు ప్రొఫెసర్ ఎస్. వెంకటరమణారెడ్డి, ప్రొఫెసర్ ఓ.ఎం.డి. హుస్సేన్, ప్రొఫెసర్ ఆర్.పి. విజయలక్ష్మి ్త, ప్రొఫెసర్ వి.రాజగోపాల్‌రెడ్డి, డాక్టర్ హేమలత రుద్రమదేవి, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ చేనేత దుస్తులను ధరించాలి

- అడిషనల్ డైరెక్టర్ శ్రీకాంత్ ప్రభాకర్



వెంకటగిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ వారంలో ఒకరోజైనా చేనేత దుస్తులను ధరించాలని అడిషనల్ డైరెక్టర్, హ్యాండ్లూమ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ ప్రభాకర్ తెలిపారు. చేనేత దినోత్సవం సందర్భంగా పట్టణంలో హ్యాండ్లూమ్ టెక్నాలజీ విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు చేనేత వస్త్రాలపై నృత్య ప్రదర్శన నిర్వహించారు. చేనేత దుస్తులు ప్రతి ఒక్కరు వాడడం వల్ల కార్మికులకు జీవనోపాధి కలుగుతుందని తెలిపారు. ఆరోగ్యానికి కూడా చేనేత దుస్తులు మేలు చేస్తాయని చెప్పాడు. చేనేత పరిశ్రమలో కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గిరిధర్, అవార్డు గ్రహీత రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కమనీయం...కార్తీకేయుని తెపోత్సవం

-పులకించిన భక్తజనం

నారద పుష్కరిణలో తెప్పలపై విహరిస్తున్న కార్తీకేయుడు

శ్రీకాళహస్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే ఉత్సవాల్లో మహాశివరాత్రికి, ఆడ కృత్తికకు నారద పుష్కరిణిలో తెప్పొత్సవం నిర్వహించటం ఆనవాయితి. మహాశివరాత్రికి రెండు ఆడికృత్తికకు ఒక తెప్పను రూపకల్పన చేస్తారు. ఉత్సవాలకు భక్తుల భక్తి భావం పెరుగుతుంది. ఎంచక్కా శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి తీసుకొచ్చిన స్వామి అమ్మవార్లను తెప్పల్లో ప్రతిష్టించారు. ఉదయం నుంచి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ తెప్పొత్సవంకు సంబంధించి సమీక్షించారు. పలు అంశాలకు సంబంధించి చైర్మెన్ సాయిప్రసాద్ డిఇఇ శ్రీనివాసులురెడ్డితో చర్చించారు. కోనేరులో నీరు తక్కువగా ఉండటంతో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ధర్మకర్తల మండలి చైర్మెన్‌కొట్టెసాయి ప్రసాద్, ఆలయ ఇఒ బికె వెంకటేశులు, డెప్యూటి ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, కుమారస్వామి చైర్మెన్ నెమళ్ళూరు బుజ్జి, వాకచర్ల గుర్రప్పశెట్టి ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్, పర్యవేక్షణలో వేదపండితులు వేదమంత్రాల్ని వేదమంత్రాల్ని పఠిస్తుండగా తెప్పొత్సవం కన్నులపండువగా సాగింది. ఇక్కడి ఉత్సవాలకు సంబంధించి డివైయస్‌పి నరసింహామూర్తి, అర్బన్ సిఐలు వెంకటేష్, రూరల్ సిఐ ఇబ్రహీం, టూటౌన్ సిఐ నాగరాజు లు వారి సిబ్బంది చక్కగా బందోబస్తును నిర్వహించారు. పధాన ఉత్సవాలు విజయవంతం కావటానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేశాయని అందరికి ధన్యవాదాలు తెలిపారు.

8CTR 2:8CTR 2.qxd 8/7/2026 11:14 PM Page 1

హరోంహరా... వేల్ మురుగా

– కూసూరు పెరిపల్లంలో ఘనంగా ఆడికృత్తిక ఉత్సవాలు
– పోటెత్తిన భక్తులు, కావళ్లలో మొక్కులు చెల్లింపు

కుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త: హరోం హరా వేల్ మురుగా నినాదాలతో ఆహ్లాదకరమైన అటవీ ప్రాంతం మార్మోగింది. ఉదయం నుంచే వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులతో సుందర అటవీ ప్రాంతం కిటకిటలాడింది. మండలంలోని చెక్కునత్తం పంచాయతీ కూసూరు గ్రామ సమీపంలోని పెరిపల్లం శ్రీ బాలసుబ్రమణ్యస్వామి ఆలయంలో ఆడికృతిక ఉత్సవాలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆంధ్ర, తమిళనాడు ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో అటవీ ప్రాంతంలో ఉన్న స్వామివారి ఆలయంకు చేరుకున్నారు. మొక్కులు కలిగిన భక్తులు వివిధ రకాల కావడులతో వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. పలువురు భక్తులు వీపుకు కొక్కీలతో తేరు లాగారు. భక్తులకు ఆలయం వద్ద నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిపారు. కుప్పం డిఎస్పీ పార్థసారథి, జిల్లా అధికార ప్రతినిధి పిసి సాంబశివం, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, మొదలియార్ కార్పోరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, కడ సభ్యుడు రామచంద్ర, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజు, నేతలు మునిరత్నం, సుందర్, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వీడ్కోలు

పూతలపట్టు, ఆగస్టు 7 ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ, రెండో సంవత్సరం విద్యార్థులకు అంగరంగ వైభవంగా ఫేర్‌వెల్ కార్యక్రమాన్ని విద్యార్థులు నిర్వహించారు. కళాశాల ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంలో కళకళలాడింది. మొదటి సంవత్సరం విద్యార్థులను పూలదండలు, చప్పట్లతో ఆహ్వానించి వారికి కళాశాల జీవితం, చదువులో క్రమశిక్షణ, ఉపాధ్యాయుల పట్ల గౌరవం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రెండో సంవత్సరం విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, జూనియర్లకు మార్గదర్శక సూచనలు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ క్రమశిక్షణ అనేది పూర్వ విద్యార్థుల నుండి వచ్చే గొప్ప సంపద అని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలు, సరదా ఆటలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరగా రెండో సంవత్సరం విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి, వారి విద్యా ప్రస్థానంలో మరింత విజయాలు సాధించాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు శివకుమార్ గోవిందు శ్యామల సుస్మిత మమతా తదితరులు పాల్గొన్నారు.

డిఎస్సీ పేరుతో నిరుద్యోగ యువత కుచ్చుటోపి

– వైకాపా రిలే నిరాహారదీక్షలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

యాదమరి, ఆగస్టు 7 ప్రభాతవార్త: డిఎస్సీ పేరిట నిరుద్యోగ యువతను, సూపర్ సిక్స్ పథకాల పేరిట ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి, వైకాపా రాయలసీమ రీజినల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు ఉమ్మడి జిల్లా వైకాపా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డిలు ధ్వజమెత్తారు. పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రం యాదమరిలో శుక్రవారం జడ్పీ వైస్ ఛైర్మన్, యాదమరి మండల వైకాపా అధ్యక్షులు భూమిరెడ్డి ధనజంయరెడ్డి ఆధ్వర్యంలో పూతలపట్టు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ డాక్టర్ సునీల్‌కుమార్ అధ్యక్షతన రిలే నిరాహారదీక్షలు జరిగాయి. ఈ దీక్షలకు ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ డిఎస్సీలో అనర్హులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చి అర్హులైన అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆరోపించారు. డిఎస్సీలో ఏ తరహాలో అక్రమాలు జరిగాయనే విషయాలను తమ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధారాలతో వెల్లడించినా దీనిపై కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించలేదని ధ్వజమెత్తారు. డిఎస్సీలో జరిగిన అక్రమాలపై సత్వరం సిబిఐ విచారణ నిర్వహించి డిఎస్సీ అక్రమాలకు బాధ్యులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, వైకాపా నాయకురాలు లలితకుమారి, మాజీ జడ్పీ చైర్మన్ ఎంబి కుమార్‌రాజా, పార్టీ పరిశీలకులు మోహన్‌రెడ్డి, పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల వైకాపా కన్వీనర్లు పాలేరు రామచంద్రారెడ్డి, బుజ్జిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, హరిరెడ్డిలు, రాష్ట్ర మేధావుల విభాగం కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, కాణిపాకం మాజీ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, యాదమరి ఎంపిపి సురేష్‌బాబు, తవణంపల్లి ఎంపిపి ప్రతాప్‌రెడ్డి, జడ్పీటిసీ భారతి మధుకుమార్, బంగారుపాళ్యం వైస్ ఎంపిపి శిరీష్‌రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్‌కుమార్‌రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు, మాజీ జడ్పీటిసీ మనోహరన్, జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షులు కోంతం చంద్రశేఖర్, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐఓసిఎల్ ఫిల్లింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన

చిత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: చిత్తూరు నగర పరిధిలో చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిలో పోలీసు ట్రైనింగ్ సెంటర్ పరిసరాల్లో నిర్మించబోతున్న పోలీస్ వెల్ఫేర్ ఐఓసిఎల్ ఫిల్లింగ్ స్టేషన్‌కు శుక్రవారం నాన్ కేడర్ ఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాన్ కేడర్ ఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ పోలీసులతో పాటు చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని ఇతర వాహనదారులందరికీ అందుబాటులో వుండేలా ఐఓసిఎల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఎస్పీ దేవదాస్, ఏఆర్ డిఎస్పీ మహబూబ్ భాషా, డిటిసి ఇన్స్‌పెక్టర్ అమరనాథ్‌రెడ్డి, ఆర్ఐ వీరేష్, ఐఓసిఎల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల జీవన విధానం పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

– జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.ఎస్. భారతి

గుడిపాల, ఆగస్టు 7 ప్రభాతవార్త: ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి హక్కులు, భూములు, జీవన విధానం పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ భారతి అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకుని గుడిపాల మండలం కనకనేరి ఎస్టీ కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంఎస్ భారతి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, ఆరోగ్యం, న్యాయ సేవలు సద్వినియోగం చేసుకుని ఎస్టీలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ పి.సిద్ధార్థ, పంచాయతీరాజ్ శాఖ ఎ.ఈ వేణు, డిప్యూటీ తహసీల్దార్ కెజె వెంకటరమణ, గిరిజన సంక్షేమ అధికారి ఆర్.శివప్రసాద్, ఎస్ఐ రామ్మోహన్, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వర పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం

– జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్

చిత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: భారతీయ సంస్కృతిని చాటే చేనేత కళను ముందుకు తీసుకెళ్తున్న చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో శుక్రవారం 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో డిఆర్ఓ మోహన్‌కుమార్ మాట్లాడుతూ చేనేత కళాకారులకు ఎలాంటి ప్రత్యేక శిక్షణ లేనప్పటికీ ఒక తరం నుండి మరొక తరంకు చేనేత నైపుణ్యాలు అందుతూ వస్తున్నాయన్నారు. దేశంలో వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి చేనేత రంగం ఉపాధి కల్పిస్తున్నదన్నారు. నేత కార్మికులు కళ్ళు, చేతులు, కల్పన మగ్గాలపై కేంద్రీకరించి అకుంఠిత దీక్షతో వస్త్రాలను తయారు చేస్తారన్నారు. ఆధునిక కాలంలో చేనేత రంగం పోటీ పడుతుందన్నారు. చేనేత మన దేశ సంస్కృతి, స్వాతంత్ర్య ఉద్యమ భావనలు, కళాకారుల సృజనాత్మకతకు అద్దంగా నిలిచిందన్నారు. యువత వారంలో ఒకసారి చేనేత వస్త్రాలను ధరిస్తే ఆ రంగంపై ఆధారపడిన వారికి ఉపాధి మెరుగుపడుతుందన్నారు. జిల్లాలో పెనుమూరు, కార్వేటినగరం, నగిరి మండలాల్లో ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను డిఆర్ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులను డిఆర్ఓ మోహన్‌కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ శైలజారాణి, చేనేత కార్మిక సంఘ నాయకులు కెవి కుప్పయ్యశెట్టి, షణ్ముగ వర్మ, బాలాజీ, కేశవులు శెట్టి, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నికుల వీర సంప్రదాయానికి వారసుడు లక్ష్మణస్వామి

చిత్తూరు(ఫోర్ట్), ఆగస్టు 7 ప్రభాతవార్త: అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గం అభివృద్ధికి పొన్నుమండ లక్ష్మణస్వామి విశేష కృషి చేశారని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో పొన్నుమండ లక్ష్మణస్వామి జయంతి మహోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం డిఆర్ఓ మోహన్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పొన్నుమండ లక్ష్మణస్వామి తన సామాజిక వర్గంతో పాటు పేదల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన సామాజిక సంస్కర్త అన్నారు. అలాగే దేశంలోనే 120 రకాల బొమ్మలను తయారు చేసి దేశ, విదేశాలకు పంపిణీ చేసిన మహానీయుడన్నారు. అగ్నికుల క్షత్రియ సమాజానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అట్లూరి శ్రీనివాసులు, నాయకులు ఉదయ్, ప్రదీప్, సుధాకర్, వప్పన్న, బీసీ సంక్షేమ అధికారి రబ్బానీ భాషా తదితరులు పాల్గొన్నారు.

డిఎస్సీపై సిబిఐ విచారణ జరిపించాలి : ఎమ్మెల్సీ

కుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త: మెగా డిఎస్సీ-2025లో అ క్రమాలు చోటు చేసుకున్నాయని దీనిపై కేంద్ర ప్రభుత్వం సిబిఐ విచారణ జరిపించాలని ఎమ్మెల్సీ, కుప్పం వైకాపా ఇన్‌చార్జ్ భరత్ డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్సీ భరత్ క్యాంప్ కార్యాలయం ఎదుట వైకాపా శ్రేణులు రిలే నిరాహార దీక్షను చేపట్టాయి. ఈసందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ డిఎస్సీలో అక్రమాలు జరిగాయని ఇందుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగ యువతకు 3వేల నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు హెచ్ఎం మురుగేష్, ఎస్‌డి హఫీజ్, దండపాణి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, కౌన్సిలర్లు మోహన్‌రాం, మునిరాజు, రాజ్‌కుమార్, యూత్ విభాగం రాష్ట్ర కార్యదర్శి భాగ్యరాజ్, ప్రచార కార్యదర్శి జివి రమేష్, పార్టీ నేతలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కెడిసి విద్యార్థులు

కుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త: కుప్పం డిగ్రీ కాలేజ్‌కు చెందిన అర్చన, దర్శిని, సుచిత్ర, చందన, నందిని, సురక్ష, మౌనిష్ అనే విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు కాలేజ్ వైస్‌ఛైర్మన్ సాగర్ రాజ్ తెలిపారు. ఈనెల 11-13 తేదీల్లో తిరుపతి ఎస్వీయులో జరిగే రాష్ట్రస్థాయి హైజంప్, లాంగ్‌జంప్, రన్నింగ్‌రేస్, షాట్‌పుట్, డిస కస్ త్రో, జావెలిన్ త్రో తదితర క్రీడల్లో తమ విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పిడి సుధాకర్, ప్రిన్సిపాల్ సుధారాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ

కుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త: స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదువుతూ హాకీలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులకు పదిహేను వేల విలువ చేసే క్రీడా దుస్తులను స్థానిక మిస్టర్ పర్‌ఫెక్ట్ షోరూం యజమాని ఆనంద్ లయన్స్ క్లబ్ అధ్వర్యంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. హెచ్ఎం మల్లేశ్వరి దాత ఆనంద్‌కు, లయన్స్‌క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, అధ్యక్షుడు సెల్వం, హాకీ కోచ్‌లు విజయ్, గుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ బాలసుబ్రమణ్యస్వామి ఉత్సవాలు

కుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త: స్థానిక బైపాస్ రోడ్డులో నెలకొన్న శ్రీ ప్రసన్న బాలసుబ్రమణ్యస్వామి ఆలయంలో ఆడికృతిక ఉత్సవాలను శుక్రవారం కడ సభ్యుడు రాజ్‌కుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. స్వామివారికి ఈస ందర్భంగా మహిళలు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం ఆలయం వద్ద భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం జరిపారు. సాయంత్రం స్వామివారి ఉత్సవంను బాణసంచా కాల్చుతూ పంబ, కేరళ వాద్యాల నడమ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో కడ సభ్యుడు రాజ్‌కుమార్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, గ ంగమ్మగుడి డైరెక్టర్ వినయ్, నేతలు ఎన్‌బికె సురేష్, మల్లయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను విమర్శిస్తే పుట్టగతులు ఉండవు

– టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్

కుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త: నిరుద్యోగ యువతకు మెగా డిఎస్సీ 2025 ద్వారా ఆదుకున్న సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌ను విమర్శిస్తే వైకాపా నేతలకు పుట్టగతులు ఉండవని టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ పేర్కొన్నారు. వైకాపా పాలనలో ఒక్క డిఎస్సీ కూడా నిర్వహించక నిరుద్యోగ యువతకు మోసగించిన విషయం ప్రజలకు తెలుసన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వక జాబ్ కేలండర్లు అంటూ పేర్కొని ఉద్యోగాలు భర్తీ చేయలేని ఘనత వైకాపాకే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వంతోనేతమ జీవితాలు బాగుపడతాయని యువత ఉన్నారన్నారు. కేవలం రాజకీయ లబ్ధికై వైకాపా నేతలు చేస్తున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. పరామర్శల పేరిట మాజీ సిఎం వైఎస్ జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని దీంతో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

రేపు మిల్లెట్ మ్యాన్ డాక్టర్ ఖాదర్‌వలీ రాక

శాంతిపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త: మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరు గడించిన పద్మశ్రీ డాక్టర్ ఖాదర్ వలీ ఈనెల 9వతేది శాంతిపురం మండలంలో పర్యటిస్తారని ఎఎంసి డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక బాలాజీ కళ్యాణ మండపంలో నిర్వహించే ప్రజా ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమం కడ, విఐఎస్‌వి ఫౌండేషన్, ఎపిసిఎన్‌ఎఫ్, బంగారు కుటుంబాలు టీమ్ అధ్వర్యంలో జరుగుతుందన్నారు. రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈసందర్భంగా వివిధ రకాల స్టాల్స్‌ను సైతం ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు.

మహిళల రక్షణకై ధైర్య స్పర్శ : సిఐ

శాంతిపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, డిఎస్పీ పార్థసారథి ఆదేశాల మేంకు మహిళల రక్షణకై ధైర్యస్పర్శ కార్యక్రమం చేపడుతున్నట్లు రూరల్ సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. గురువారంరాత్రి తుమ్మిశి గ్రామంలో మహిళలు, బాలికల రక్షణ, సైబర్ నేరాలు, మత్తుపదార్థాలతో కలిగే నష్టాలు, ఆన్‌లైన్ మోసాలు, పోక్సో చట్టం తదితరాలపై సిఐ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉనికి కోసమే వైకాపా డిఎస్సీ రాద్ధాంతం

– మాజీ ఎమ్మెల్సీ గౌనివారి



శాంతిపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త: తన ఉనికి కాపాడుకునేందుకే వైకాపా డిఎస్సీపై రాద్ధాంతం చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథనాయుడు, పిఎసిఎస్ ఛైర్మన్ గోపాల్, మాజీ అధ్యక్షుడు జనార్ధనరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైకాపా అధికారంలో ఉన్నసమయంలోనే తెదేపా మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు గెలిచిందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. 151సీట్లనుంచి కేవలం 11 సీట్లకు ప్రజలు వైకాపాను పరిమితం చేశారనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. కుప్పంలో వైకాపా, తెదేపా పాలనలో ఉన్న క్రైమ్‌రేట్ వైకాపా నేతలు గ్రహించాలన్నారు. సమావేశంలో నేతలు మంజునాథ గౌడు, హరినాథరెడ్డి, చలపతి, నాగరాజు,సింగిరి శ్రీనివాసులు, బాలాజీ, అనసూయ, సుగుణమ్మ పాల్గొన్నారు.

డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన

రామకుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త: పంటల సాగులో డ్రోన్ వినియోగంపై రైతులకు మిట్టపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రోన్ ద్వారా మందులు పిచికారీ చేసే విధానంతో పాటు డ్రోన్ వినియోగంతో కలిగే లాభాలను రైతులకు వివరించారు. కాగా రామకుప్పంలో క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం తహశీల్దార్ కౌలేష్, టిడిపిమండలఅధ్యక్షుడువెంకటరమణ,క్లస్టర్ఇన్‌చార్జ్‌రవిరెడ్డి,ఇతర నాయకులు భూములను పరిశీలించారు.

ఘనంగా ఆరోగ్యశ్రీ దినోత్సవం

రామకుప్పం, ఆగస్టు 7 ప్రభాతవార్త : ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అధ్వర్యంలో స్థానిక డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆరోగ్యశ్రీ దినోత్సవాన్ని ఘన ంగా నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జ్ కిషోర్ మాది గ, కుప్పం కో ఇన్‌చార్జ్ వెంకటేష్ మాదిగ మాట్లా డుతూ పేదలకు ఖరీదైన వైద్యం అందని స్థితిలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ చేసిన పోరాటంతోనే ఆరోగ్యశ్రీ పథకం రూపుదిద్దుకుందన్నారు. తద్వారా పేదలకు నేడు వైద్య సేవలు అందు తున్నా యన్నారు.నేతలు గోవిందప్ప,జయప్ప,విజయ్‌కుమార్,ప్రకాష్, రాజేష్, నాసిర్, రియాజ్, రమేష్, శంకర్ గణేష్, రవిబాబు, వేణు, వెంకటేష్, భాస్కర్, రిజ్వార్, ఫయాజ్, మున్నిబాషా, హాఫీజ్, ముజ్జు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

అరగొండలో వైభవంగా ఆడికృత్తిక వేడుకలు

తవణంపల్లె, ఆగస్టు 7 ప్రభాతవార్త: మండలంలోని అరగొండలో వెలసిన శ్రీస్వయంభువనేశ్వర కుమారస్వామి దేవస్థానంలో శుక్రవారం ఆడికృతిక ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త పద్మవిభూషణ్ డాక్టర్ ప్రతాప్.సి.రెడ్డి ఆధ్వర్యంలో గురువారం భరణి వేడుకలు నిర్వహించగా, శుక్రవారం ఆడికృత్తిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం స్వామి అమ్మవార్ల మూలవిరాట్‌లకు అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను అలంకరించి ధూపదీపనైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈసందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారికి భక్తిశ్రద్ధలతో పుష్పకావళ్ళను తీసుకువచ్చి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే స్వామి దర్శనార్థం వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులకు దేవస్థానం వారిచే ఉచిత తీర్థప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా అర్దగిరి రోడ్డు వద్దనున్న శ్రీహరోహర స్వామీజీ సమాధి వద్ద కూడా ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఇదిలా వుండగా మండల కేంద్రం తవణంపల్లెలో శ్రీసుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించగా, భక్తులు పుష్పకావళ్ళు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహకులు జీవన్‌కుమార్, కిషోర్‌కుమార్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, పార్థసారధిరెడ్డి, మధు, ప్రకాష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, గోపి, మురళీకృష్ణారెడ్డి ఏర్పాట్లనుపర్యవేక్షించారు.

గణనాధునికి ఘనంగా గ్రామోత్సవం

కాణిపాకం, ఆగస్టు 7 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానంలో ఆడికృత్తిక పండుగ సందర్భంగా గురువారం రాత్రి గణనాధునికి గ్రామోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకంకు చెందిన వాయవందలార్ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వీరు పగలు మంగళవాయిద్యాల నడుమ వరుస ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకులు స్వామివారి మూల విరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు నిర వ్వహించారు. అలాగే రాత్రి సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులకు అలంకారమండపంలో వుంచి అలంకరించి ప్రత్యేకపూజలు చేసి దూపదీప నైవేద్యాలనను సమర ్పంచారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిపై స్వామి అమ్మవార్లను వుంచి మంగళవాయిద్యాల నడుమ కాణిపాకం గ్రామ పురవీధులలో ఘనంగా ఊరేగించారు. ఈసందర భంగా నారికేళ, కర్పూర హారతులతో స్వామివారికి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, ఉభయదారులు, వివిధప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

మూడు చక్రాల ఎలక్ట్రికల్ వాహనం విరాళం

కాణిపాకం, ఆగస్టు 7 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంకు ఒభక్తుడు శుక్రవారం మూడు చక్రాల ఎలక్ట్రికల్ లగేజి వాహనాన్ని విరాళంగా అందజేశారు. ఈమేరకు యాదమరికి చెందిన ఎం.మోహన్‌రెడ్డి అనే భక్తుడు సుమారు 1.75 లక్షలు రూపాయలు విలువగల మూడు చక్రాల ఎలక్ట్రికల్ లగేజి వాహనాన్ని విరాళంగా అందజేశారు. ఈవాహనాన్ని దాతలు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు,ఈఓ కె.పెంచల కిషోర్‌లకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా పుష్పపల్లకి సేవ

తవణంపల్లె, ఆగస్టు 7 ప్రభాతవార్త: మండలంలోని అరగొండలో వెలసిన శ్రీస్వయంభువనేశ్వర కుమారస్వామి ఆలయంలో జరిగిన ఆడికృత్తిక ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారికి పుష్పపల్లకిసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం నుండి రాత్రి వరకు పలు రకాల పూజాధి కార్యక్రమాలు, కావడి చెల్లింపులు నిర్వహించారు. అలాగే రాత్రి గ్రామంలో స్వామి, అమ్మవార్లకు పుష్పపల్లకి సేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈమేరకు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను సర్వాంగసుందరంగా అలంకరించి రంగురంగుల విద్యుత్‌ద్దీపాలు, వివిధరకాల పరిమళపుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన పుష్పపల్లకిపై వుంచి ప్రత్యేక బాణాసంచాపేలుళ్ళు, మంగళవాయిద్యాలు, చెక్కభజనలు, కోలాటాలు, నయ్యాండి మేళం, కరగాట్టం వివిధ వేషధారణలు వంటి పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల నడుమ గ్రామపురవీదుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు నారికేళ కర్పూర హారతులతో మొక్కులను తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్‌స్వామి, అరగొండ పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో ప్రజా సమస్యల పరిష్కారం

– ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్

చిత్తూరురూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త: ప్రజల నుంచి అందే వినతులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయం ప్రజాదర్బార్‌లో శుక్రవారం ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతులను స్వీరించారు. ప్రజలు అందించిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించి వారితో మాట్లాడి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, పిజిఆర్ఎస్ ద్వారా అందే సమస్యలనఉ వేగంగా పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.దేశం నాయకులు సురేంద్రకుమార్, అముద, నీరజాక్షుల నాయుడు, కూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.

హరో హర అంటూ మార్మోగిన టిఎస్ అగ్రహారం

పలమనేరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: పలమనేరులో శుక్రవారం ఆడికృత్తిక ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మున్సిపాల్టీ పరిధిలోని టిఎస్ అగ్రహారం హరోహర నామస్మరణతో మార్మోగింది. గ్రామ సమీపంలోని కొండపై వెలసిన సుబ్రహ్మణ్య స్వామిగుడి భక్తుల రద్దీతో కిటకిటలాడింది. పిల్లల నుండి పెద్దల వరకు కావళ్ళతో వెళ్ళి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే అమరనాథరెడ్డి కాలినడకన కొండపైకి వెళ్ళి శ్రీవళ్ళీ దేవసేన సమేత స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దీంతో సుమారు కిలో మీటరు దూరం ప్రజలు కాలినడకన వెళ్ళి స్వామి వారిని దర్శించుకోవాల్సి వచ్చింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలోనూ, కొందరు భక్తులు మొక్కుబడులతోనూ రోజంతా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 6 నుండి 9 వరకు మూడు రోజుల పాటు ఆలయం వద్ద భక్తుల జాగరణ నిమిత్తం వీధినాటకాలు, భజనలు నిర్వహస్తున్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదినం

పలమనేరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, ఎంపి రాహుల్ గాంధీ 55వ జన్మదినం పలమనేరులో శుక్రవారం కాంగ్రెస్ నా యకులు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో రాహుల్‌గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి కాబోయే ప్రధాని అంటూ నినాదాలు చేశారు. భారీ సైజు కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. పలమనేరు నియోజవర్గం నుండి జరిగే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాలని పిలుపునిచ్చారు. పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ నెల 14న టిటిడి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక శోభ



పలమనేరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 14న పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మహాలక్ష్మి దీపపూజ పేరుతో ఆధ్యాత్మిక శోభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిటిడి అధికారులు తెలిపారు. శ్రావణ శుక్రవారం కావ దంతో పలమనేరులో మొట్టమొదటగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఇందుకు సంబందించి కళాశాల ఆవరణలో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డితో కలిసి స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కార్యదర్శి మేడసాని మోహన్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవెంకటేశ్వర భక్తి ఛానల్, విశ్వహిందూ ధర్మ పరిషత్ ఆధ్వర్యంలో ఈ పవిత్ర ప్రాంగణంలో వేద మంత్రాలతో, మంగళవాయిద్యాలతో టిటిడి దేవస్థానం, అలమేలు మంగాపురం అర్చకులతో ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీ మహాలక్ష్మీదీపపూజఉంటుందనితెలిపారు. భక్తులుఅధికసంఖ్యలోహాజరై విజయవంతం చేయాలని కోరారు.

8-8Pg9th cheli 1:8-8Pg9th cheli 1.qxd 8/7/2026 10:44 PM Page 1

ఫ్యాషన్ ఫ్యాషన్

పరికిణీకి పూల ఓణీ

అప్పుడే కాలేజీలో అడుగుపెట్టన అమ్మాయైనా.. ఇద్దరు పిల్లల తల్లయినా.. మనవళ్లు, మనవరాళ్లని చూసుకుని మురిసిపోయే బామ్మయినా.. మనసు పారేసుకునే దుస్తులేవంటే లంగాఓణీ పేరు చెప్పాల్సిందే! దాని అందమే వేరు. అందుకే తరాలెన్ని మారినా ఫ్యాషన్ ప్రపంచంలో రారాణిలా వెలుగుతోందీ వస్త్ర శ్రేణి. అమ్మాయిలే లక్ష్మీదేవిలా నట్టింట తిరిగితే చక్కని ఆనందం. చటుక్కున కట్టేసుకోవాలన్నా.. బుట్టబొమ్మలా కనిపించాలన్నా లంగాఓణీ కాకుండా మరొకటి ఉంటుందా? అలాగని ఎప్పుడూ పట్టేనా? మరీ మెద్రన్‌గా కనిపించినా బాగోదు. కాబట్టి కొత్తగా కోరుకునేవారు మనసు పారేసుకుంటోంది ఈ పూల ఓణీలపైనే! పరికిణీ పట్టుదైనా, కాటన్, రేయాన్, నెట్ వంటి ఆధునిక రకానిదైనా వీటిని జతచేసి మురిసిపోతున్నారు మెత్తని సిల్క్ ఓణీ.. దానిపై ఆకర్షించే కలంకారీ, పిచ్‌వాయీ, మధుబనీ.. వంటి ఏళ్లనాటి కళలతోపాటు మోడరన్ ఆర్ట్‌నీ అద్దుకున్న పూలు.. చూడచక్కగా లేవూ? పూల సుకుమారం ఉన్న అమ్మాయిలు వాటినే చుట్టుకుని మరింత మెరవడం ఖాయమనిపించట్లేదు? సందర్భమేదైనా చక్కగా ఇమిడిపోవాలి అనుకునే అమ్మాయిలకు ఈ మినిమల్ ఫ్యాషన్ మరింత నప్పడం ఖాయం. పైగా సందర్భాన్ని బట్టి.. దీన్నే లెహెంగా స్టైల్‌లోనూ వేసుకోవచ్చు. □



రాచరిక పాలనలో పాలనా చాణిక్యం యుద్ధ నైపుణ్యం తెలిసిన వారికి వారసత్వం దొరకుతుంది. అందుకే రాజకుటుంబంలోని వారసులు తొలుత గురుకులాల్లో యుద్ధ విద్యనభ్యసించడం తెలిసిందే రాజులు మారినా రాజ్యాలు పోయినా మిగిలివున్న రాజకుటుంబాలు సైతం వంశ పారంపర్య విధానాలను ఇంకా కొన సాగిస్తూనే ఉన్నాయి.

ఈ తెగువరి ఓ రాకుమారి



డెన్మార్క్ రాజ కుటుంబంలో ఒక సరికొత్త చారిత్రక అధ్యాయం మొదలైంది. ఆ దేశ రాజు ఫ్రెడెరిక్ ఎక్స్, రాణి మేరీల కుమార్తె, 19 ఏళ్ల ప్రిన్సెస్ ఇసాబెల్లా సైన్యంలో చేరారు. పూర్తిస్థాయి సైనిక సేవల్లోకి అడుగుపెట్టిన తొలి మహిళా రాజవంశీకు రాలిగా ఆమె చరిత్ర సృష్టించారు. డెన్మార్క్ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 11 నెలల తప్పనిసరి సైనిక శిక్షణలో భాగంగా ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. హైస్కూల్ విద్య పూర్తికాగానే, స్లాగెల్సే లోని ఆంట్ వోర్స్కవ్ బ్యారెక్స్‌లో ఉన్న 'గార్డ్ హుస్సార్ రెజిమెంట్'లో ఆమె రిపోర్ట్ చేశారు. ఎలాంటి ప్రత్యేక హంగులు లేకుండా ఆమె సాధారణ సైనికురాలిగా విధుల్లో చేరడం విశేషం. అయితే శిక్షణ సమయంలో సాధారణ సైనికులకు ఇచ్చే జీతభత్యాలను తీసుకోకూడదని ప్రిన్సెస్ ఇసాబెల్లా నిర్ణయించుకున్నారు. తన తల్లిదండ్రుల ఆర్థిక అండతోనే ఉంటానని, ప్రభుత్వ వేతనం తనకు వద్దని స్పష్టం చేసిందామె! ఆమె సోద రుడు, యువరాజు క్రిస్టియన్ కూడా గతంలో ఇదే రెజిమెంట్‌లో శిక్షణ పూర్తి చేసుకు న్నారు. యూరప్, ఆర్కిటిక్ ప్రాంతాల్లో మారుతున్న భద్రతా పరిస్థితుల నేపథ్యంలో డెన్మార్క్ తన రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేస్తోంది. ఇందులో భాగంగానే సైనిక సేవా కాలాన్ని 4 నెలల నుంచి 11 నెలలకు పెంచింది. అంతేకాకుండా, తొలిసారిగా మహిళలకు కూడా తప్పని సరి సైనిక సేవను వర్తింపజేసింది. ఈ కొత్త సంస్కరణల కింద శిక్షణ పొందుతున్న తొలి బ్యాచ్‌లోనే ప్రిన్సెస్ ఇసాబెల్లా చేరడం విశేషం. □

చిట్కా:

చింతా జరానామ్ మనుష్యానమ్: చింతించడం అనేది వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తుంది. కనుక అనవసరపు చింతలతో ఆరోగ్యాన్ని పాడుచేసుకోకండి.

సతం విహయ భోక్తవ్యం: ఆహారం తీసు కొనే సమయం వచ్చినప్పుడు, ఎంతటి పనినైనా కూడా పక్కన పెట్టండి. నిదానంగా భోజనం చేయం డి. వేగంగా తినడం, పని ఉందని అసలు భోజనమే మానివేయడం చాలా అనర్థదాయకం. □

విష్ణు స్వరూపమైన వేంకటేశ్వరస్వామి కలియుగ దైవంగా భక్తుల పూజలు అందుకుంటున్నాడు. ఆ స్వామిని పూజించడం వలన కష్టాల నుంచి గట్టెక్కడం జరుగుతుంది. కష్టాలను తీర్చువాడే వేంకటేశ్వరుడు అని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి. వేంకటేశ్వర స్వామి దర్శన మాత్రం చేతనే పాపాలు

ॐ వేంకటేశ్వరస్వామి పూజ

పటాపంచలైపోతాయి .. దోషాలు తొలగిపోతాయి. అలాంటి ఆ స్వామిని ఆరాధించడం వలన లక్ష్మీ మ్రదేవి ప్రీతి చెందుతుంది. వేంకటేశ్వరస్వామి హృదయ స్థానంలో లక్ష్మీ మ్రదేవి కొలువై ఉంటుంది. కనుక వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్న ప్రతి వారికి లక్ష్మీ మ్రదేవి దర్శన భాగ్యం కూడా లభిస్తుంది. ఆ తల్లి కరుణా కటాక్ష వీక్షణాలు కూడా భక్తులపై ప్రసరించబడ తాయి. ఇక తనని పూజించడం వలన సంతోషించే అమ్మవారు, స్వామివారిని పూజించేవారి పట్ల మరింత కరుణ చూపుతుందట. స్వామిని అంకితభావంతో సేవించేవారి ఇంట లేమి అనేది లేకుండా చూస్తుందట. అలాంటివారి దరిదాపులకు దారిద్రం .. దుఃఖం రాకుండా చేస్తుందనేది మహర్షుల మాట. అమ్మవారి ప్రాణనాథు డైన స్వామివారిని పూజించడం వలన, ఆ తల్లి

కొల్లార్డ్ గ్రీన్స్

నూతన సంవత్సర రోజున కొల్లార్డ్ గ్రీన్స్ తినడం వల్ల ఏడాది పొడవునా ఆర్థిక శ్రేయస్సు లభిస్తుందనే నమ్మకం ఉంది. అనేక దేశాల్లో కొల్లార్డ్ గ్రీన్స్ సంప్రదాయ ఆహార వంటకం. దక్షిణ యుఎస్‌లో ప్రజల ఆరోగ్యకరమైన ప్రధాన ఆహారాలలో ఇది ఒకటి. ముఖ్యంగా సెప్టెంబర్–ఫిబ్రవరి నెలలో మొక్క పిండి పదార్థాల్ని చక్కెరలుగా మార్చడం, కొన్ని ప్రోటీన్‌ల్ని పునరుద్దరించడం ద్వారా చలికి ప్రతిస్పందించడం వల్ల ఆకులు రుచికరంగా ఉంటాయి. క్యాబేజీలో లాగా ఆకులు టైట్ హెడ్స్ కాకుండా లూజ్ లీఫ్‌గా ఉంటాయి. ఈ ఆకులు మందంగా, మృదు వుగా, పెద్దగా 10–12 అంగుళాల పొడవుతో లేతరంగు సిరలతో విశాలమైన కాండాలతో ఉండి కొద్దిగా ముడతలు పడి ఆకులు 1.25 మీటర్ల ఎత్తులో వెడల్పుగా ఉండా కనిష్ట కాండం మీద రొసెట్టేగా ఏర్పడి చూడడానికి కాలే లాగా ఉంటుంది. కొల్గార్డ్ గ్రీన్స్ హెడ్ క్యాబేజిలాగా ఒక గుత్తిలా కాకుండా, వదులు గా ఆకులతో పెరుగు తాయి. వీటిని సలాడ్స్, స్లావ్‌లు, స్మూతీ లు, సూప్‌లు, ఆమ్లెట్‌లో, శాండ్‌విచ్‌లు చుట్టలలో చుట్టి తాజాగా తినడం సులభం. వీటిని సలాడ్స్, స్లావ్‌లు, స్మూతీలు, సూప్‌లు, ఆమ్లెట్‌లో శాండ్‌విచ్‌లు చుట్టలలో చుట్టి తాజాగా తినడం సులభం. పచ్చి కొల్లార్డ్ ఆకుకూరలు ఘాటైన, ఉప్పగా ఉండే రుచిని కల్గి ఉంటాయి. వీటిని వండినప్పుడు లేదా ఆవిరి మీద ఉడికించి నప్పుడు తేలికపాటి రుచిన కలిగి మట్టి రుచిని కల్గి ఉంటాయి.

ఆరోగ్య ప్రయోజనాలు: కొల్లార్డ్ ఆకుకూరలో కాల్షియం విటమిన్ 'కె' ఎక్కుగా ఉండడం వల్ల దంతాల ఎముకల ఆరోగ్యానికి ఉపయోగ పడుతుంది. దీని వల్ల కాల్షియం శోషణ జరిగి ఆస్టియోఫోరోసిస్ రాకుండా కీళ్ళ ఆరోగ్యానికి మంచి చేస్తుంది. ఈ ఆకుకూరలోని విటమిన్‌లు, ల్యూటిన్ జియాక్సంతిన్ అనే కెరోటినాయిడ్స్ రేచీకటి, కంటి శుక్లాలు డయాబెటిక్ రెటినోపతి, గ్లకోమా వంటి

కంటి వ్యాధులు 57% తగ్గుతాయని ఒక అధ్యయనంలో తెలిసింది. ఈ క్రూసి ఫెరస్ ఆకుకూరల్ని తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గడం వల్ల రక్త ప్రసరణ మెరుగై 16% గుండె జబ్బులు, స్ట్రోక్ వ్యాధుల్ని ఆరికట్టివచ్చు. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఫైబర్ ఆరోగ్యకరమైన గట్ బాక్టీరియాని పెంచి జీర్ణకోశ ఆరోగ్యాన్ని పెంపొదించడం వల్ల హెలికో బాక్టీరియా వంటి జీర్ణకోశ ఇన్ఫెక్షన్స్‌ని ఆరికట్టవచ్చు. వీటిలోని అధిక ఐరన్ ఎర్రరక్త కణాల్ని ఉత్పత్తి చేసి రక్తహీనతని నివారిస్తుంది. అధిక ఫోలేట్స్ వల్ల గర్భధారణ సమ యంలో పుట్టుకతొ వచ్చే లోపాల నివారణలో సహాయపడుతుంది. కొల్లార్డ్ గ్రీన్స్‌లోని గ్లూకోసినోలేట్స్, సల్ఫర్ సమ్మేళనాలు శరీరంలో ఫ్రీ రాడికల్స్‌ని తగ్గించి పాంక్రియాటిక్, అన్నవాహిక కేన్సర్, రొమ్ము, లంగ్, పెద్దప్రేగు కేన్సర్ల్ని నివారించి దెబ్బతినకుండా కేన్సర్ కణాల వ్యాప్తిని నిరోధించగలవు. వీటిలోని విటమిన్ కె, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు శరీరంలోని మంటల్ని, వాపుల్ని తగ్గిస్తాయి. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడు తుంది. కాబట్టి ఎక్కువ సేపు కండుపు నిండినట్లుండి అతిగా తినలేదు. దీనివల్ల బరువు తగ్గుతాయి. డయాబెటిక్స్‌లో చక్కెర స్థాయులు తగ్గుతాయి. దీనిలోని కొలిన్స్ శరీరంలోని క్రొవ్వుని గ్రహించి శరీరంలో హోమోసిస్టీన్ ఎక్కువ ఏర్పడ కుండా చేస్తుంది. కొల్లార్డ్ గ్రీన్ ఊపిరితిత్తుల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలోని ఆంటీ, ఆక్సిడెంట్స్ మెనోపాజ్ సమస్యలకి స్త్రీల వ్యాధులకి, నరాల, కండరాల సంకోచాలకు ఉపయోగపడుతుంది. హార్మోన్ల, అసమతుల్యతని తగ్గించి నిద్రలేమి సమస్యల్ని దూరం చేస్తుంది. చర్మం, జుట్టు సమస్యల్ని నివారిస్తుంది. హార్మోన్ల అసమతుల్యతని తగ్గించి నిద్రలేమి సమస్యల్ని దూరం చేస్తుంది. వీటిలోని అధిక ఆక్సలేట్స్ జింక్, కాల్షియం, ఐరన్, ఖనిజాల శోషణకు ఉపయోగపడుతుంది. ఒక కప్పులో 10 మిగ్రా ఆక్సలేట్స్ ఉంటాయి. ఇవి ఎక్కువైతే వీటి శోషణ లోపం ఏర్పడి శారీరక వ్యాధులేర్పడతాయి. ఇది పిల్లల్లో ఆటిజం, హైపర్ ఆక్టివిటీని తగ్గించి ఏకాగ్రత, జ్ఞాపకశక్తి ని పెంచి మెదడు ఆరోగ్యాని కుపయోగపడుతుంది. వీటిలో విటమిన్ కె, రక్తం గడ్డకట్టడాన్ని ప్రోత్స హిస్తుంది. కొల్లార్డ్ గ్రీన్స్ జీవితకాలం 3–5 సంవత్సరాలుంటుంది. □

డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

'డీసీ' వైల్డ్ గ్యాంగ్‌స్టర్ కథ : అరుణ్ మాథేశ్వరన్

డిసి కథ ఆలోచన ఎప్పుడు మొదలైంది?
నేను ఎప్పటినుంచో చెప్పాలనుకున్న కథ ఇది. ఒక పార్టీలో లోకేష్‌ని కలిశాను. ఈ ఆలోచన ఆయనకు చెప్పి, మనిద్దరం కలిసి చేస్తే బాగుంటుందని అన్నాను.
టైటిల్‌లో దేవదాస్, చంద్ర, పార్వతి కనిపిస్తున్నారు. కానీ ట్రైలర్‌లో పూర్తిగా గ్యాంగ్‌స్టర్ కథలా ఉంది.
దేవదాస్, చంద్ర, పార్వతి అనే మూడు పాత్రల కోర్ ఐడియా మాత్రమే దేవదాస్ నుంచి తీసుకున్నాం.
లోకేష్ కనగరాజ్ చాలా బిజీ డైరెక్టర్. ఆయనను హీరోగా ఎలా ఒప్పించారు?
లోకేష్ ఇండియాలోనే బిగ్గెస్ట్ డైరెక్టర్. నేను కథ చెప్పిన వెంటనే ఆయనకు బాగా నచ్చింది. అయితే అప్పటికి ఆయన కూలీ సినిమాతో బిజీగా ఉన్నారు.
ఒక దర్శకుడిని డైరెక్ట్ చేయడం ఎలా అనిపించింది? ఇది నాకు కొత్త కాదు. భారతీరాజా, సెల్వరాఘవన్‌ని డైరెక్ట్ చేశాను. అలాగే ధనుష్ గారు కూడా దర్శకుడే. దర్శకులతో పని చేయడం ఈజీగా ఉంటుంది.
డీసీ ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని ఇస్తుంది?
ఇది హోప్ ఇచ్చే సినిమా. ఎలాంటి అంచనాలు పెట్టుకోకుండా థియేటర్‌కి వచ్చి సినిమా చూడాలని కోరుకుంటున్నాను. తప్పకుండా కొత్త అనుభూతిని ఇస్తుంది.
వామికా గబ్బి పాత్ర గురించి చెప్పండి?
ఈ సినిమాలో వామికా సెక్స్ వర్కర్ పాత్రలో కనిపిస్తుంది. దేవదాస్‌ను కలిసిన తర్వాత ఆమె జీవితం ఎలా మారుతుంది అనేదే ఆమె పాత్ర ప్రయాణం.
సన్ పిక్చర్స్ గురించి?
సన్ పిక్చర్స్ చాలా ప్రతిష్టాత్మకమైన సంస్థ. ఈ కథను కళానిధి మారన్‌కి చెప్పినప్పుడు ఆయనకు చాలా నచ్చింది.

'ది ప్యారడైజ్' టీజర్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని ప్రతిష్టాత్మక 'పాన్ వరల్డ్' చిత్రం 'ది ప్యారడైజ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన స్పందన లభించింది. పోస్టర్, టైటిల్ గ్లింప్స్‌తో పాటు, చిత్రంలోని మొదటి పాట 'ఆయా షేర్' బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది. దర్శకుడు శ్రీకాంత్ ఒడెల ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో, ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఎంతగానో ఎదురుచూస్తున్న ప్యారడైజ్ టీజర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. "ఇక నుంచి ఈ జాగా ఎవరిది... ఈ దేశం ఎవరిది?' అనే నాని పవర్‌ఫుల్ డైలాగ్‌తో ప్రారంభమైన టీజర్ మొదటి ఫ్రేమ్ నుంచే ప్రేక్షకులను 'ది ప్యాంరడైజ్' ప్రపంచం లోకి తీసుకెళ్తుంది. నాని తన కెరీర్‌లో ఎన్నడూ కనిపించని రగ్డ్, ఫెరోషియస్ అవతార్‌లో ప్రేక్షకులను సర్ ప్రైజ్. జడలతో కనిపించిన ఆయన లుక్, కళ్లలోని క్రూరత్వం, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ మటలో చూపించిన ఇంటెన్సిటీ... ఇవన్నీ కలిసి ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచే పాత్రను సూచిస్తున్నాయి. చివర్లో "ఇరుగు దిష్టి... పొరుగు దిష్టి..." అంటూ నాని చెప్పిన డైలాగ్ టీజర్‌కు పర్ఫెక్ట్ క్లైమాక్స్‌లా నిలిచింది. దర్శ కుడు శ్రీకాంత్ ఒడెల 'ది ప్యారడైజ్' ఎంత డీటైల్డ్ ప్రపంచాన్ని సృష్టించారో ఈ టీజర్ స్పష్టంగా తెలియజేస్తోంది.

వసూళ్ల రాణి జెండాయా!



2026లో హాలీవుడ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన నటిగా జెండాయా ప్రపంచ ప్రసిద్ధి చెందింది. విడుదలైన ఆమె అన్ని చిత్రాలు కలిపి దాదాపు 2 బిలియన్ డాలర్లు వసూలు చేసిన ఆమె చిత్రాలు'స్పైడర్ మ్యాన్','ది ఒడిస్సీ' చిత్రాల భారీ విజయం సాధించినట్లే ఈ ఘనభర్త టామ్ హోలాండ్‌తో కలిసి అత్యధిక వసూళ్లు సాధించిన జంటగా రికార్డు విడుదలకు సిద్ధమవుతున్న 'డ్యూన్: పార్ట్ 3'తో హవా కొనసాగే అవకాశం బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ ఏడాది విడుదలైన తన చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 16,000 కోట్లు) వసూలు చేసి 'అత్యధిక వసూళ్లు సాధించిన నటి'గా అగ్రస్థానంలో నిలిచింది. డిస్నీ చానెల్ బాలనటి స్థాయి నుంచి ప్రపంచ స్థాయి స్టార్‌గా ఎదిగిన జెండాయా, ఇప్పుడు బాక్సాఫీస్‌ను శాసిస్తోంది. ఈ ఏడాది ఆమె కెరీర్‌ను శిఖరాగ్రానికి చేర్చిన రెండు చిత్రాలు 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే', క్రిస్టోఫర్ నోలన్ దర్శకత్వం వహించిన 'ది ఒడిస్సీ'. ఈ రెండు బ్లాక్‌బస్టర్ చిత్రాలలోనూ ఆమె తన భర్త, నటుడు టామ్ హోలాండ్‌తో కలిసి నటించడం విశేషం. 'స్పైడర్ మ్యాన్' తొలి వారాంతంలోనే 927 మిలియన్ డాలర్లు సాధించగా, 'ది ఒడిస్సీ' కేవలం మూడు వారాల్లో 911 మిలియన్ డాలర్ల మార్కును దాటింది. ఈ రెండు సినిమాల అసాధారణ విజయంతో జెండాయాటామ్ హోలాండ్ జంట ఈ ఏడాదికి 'హాలీవుడ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన ప్రముఖ దంపతులుగా నిలిచారు. వీరి చిత్రాల జోరుతో నార్త్ అమెరికా బాక్సాఫీస్ చరిత్రలోనే ఒక వీకెండ్‌లో అత్యధిక వసూళ్లు నమోద య్యాయి. ఈ ఏడాది చివర్లో 'డ్యూన్: పార్ట్ 3' కూడా విడుదల కానుంది, బాక్సాఫీస్ వద్ద జెండాయా హవా మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచన.

తెర

1 బిలియన్ వ్యూస్ దాటిన 'రామాయణ' ట్రైలర్



రణ్‌బీర్ కపూర్ కథానాయకుడిగా, నితేష్ తివారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ: పార్ట్ 1' ట్రైలర్ ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. రామాయణ ట్రైలర్‌కు అరుదైన ఘనత సాధించింది. 1 బిలియన్ వ్యూస్ దాటిన తొలి భారతీయ సినిమా ట్రైలర్‌గా రికార్డ్ క్రియేట్ చేసింది. ట్రైలర్‌కు సినీ అభిమానులు, విమర్శ కులు, సెలబ్రిటీలు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తు తున్నాయి. సినిమా భారీ స్థాయి విజువల్స్, వరల్డ్ క్లాస్ జునీశ్రీ, భావోద్వేగభరితమైన కథనం, అద్భుత మైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా అనే థీమ్ ప్రేక్షకులను బలంగా ఆకట్టుకుంది. ట్రైలర్‌లో మరో ప్రధాన ఆకర్షణ స్టార్ కాస్టింగ్. శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్ శక్తివంతమైన నటనతో ఆకట్టుకోగా, రావణుడిగా యష్ తన పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. సీతగా సాయి పల్లవి తన హుందాతనం, అమాయకత్వం, భావోద్వేగాలతో ప్రశంసలు అందుకుంటున్నారు. శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్ లుక్ కూడా మంచి ఆసక్తిని రేకెత్తించింది. ఈ స్టార్ కాస్టింగ్ ట్రైలర్‌కు మరో పెద్ద బలంగా మారింది. టెక్నికల్‌గా మాత్రమే కాదు... భారతీయుల అత్యంత పవిత్రమైన ఇతిహాసాన్ని ఎంతో నిజాయితీగా, గౌరవంతో, అత్యున్నత స్థాయిలో తెరకెక్కించారనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. భక్తి, భావోద్వేగం, విజువల్ గ్రాండియర్‌ను అద్భుతంగా మేళవించిన ఈ ట్రైలర్ అన్ని తరాల ప్రేక్షకులను ఆకట్టుకుంటూ పూర్తి సినిమాను థియేటర్లలో చూడాలనే ఆసక్తిని పెంచుతోంది.1 బిలియన్ వ్యూస్ దాటిన తొలి భారతీయ సినిమా ట్రైలర్‌గా రికార్డ్ క్రియేట్ చేసిన రామాయణ సినిమాపై ఉన్న అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది. నితేష్ తివారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రాకు చెందిన ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, ఎనిమిది ఆస్కార్ అవార్డులు గెలుచుకున్న డీఎన్ఈజీ , యష్కు చెందిన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

ప్రేక్షకుల డబ్బులకు న్యాయం చేయాలనే లక్ష్యం: 'దందా' దొర సాయి తేజ

మీ సినీ జర్నీ గురించి చెప్పండి?..
ప్రభాస్'అడవి రాముడు' సినిమాలో హీరో చిన్నప్పటి చైల్డ్ కారెక్టర్‌కి డబ్బింగ్ చెప్పాను. 'కొత్తబంగారులోకం', హై స్కూల్ అనే సిరీస్‌లో నటించాను. 'అలా మొదలైంది' సినిమాలోనూ ఓ చిన్న పాత్రను పోషించాను.
ఇంత చిన్న వయసులోనే వ్యాపారస్థుడిగా, నటుడిగా, కంటెంట్ క్రియేటర్‌గా సాధించడం ఎలా అనిపిస్తుంది?..
నేను నిద్ర లేచిన క్షణం నుంచి ఒక కంటెంట్ క్రియేటర్‌గా, డైరెక్టర్‌గా, యాక్టర్‌గా, ప్రొడ్యూసర్‌గా ఆలోచిస్తూనే ఉంటాను. నన్ను నేను కొత్తగా పరిచయం చేసుకోడానికి ఇదొక మార్గం.
సోషల్ మీడియాలో వచ్చే ప్రశంసలు, విమర్శల్ని ఎలా తీసుకుంటారు?..
సోషల్ మీడియాలో అన్నీ ఉంటాయి. ప్రతీ వీడియోకి కొన్ని కొత్త ప్రశంసలు, కొన్ని తిట్లు వస్తుంటాయి. ఈ కంటెంట్ క్రియేషన్ అనే దాన్ని నేను ఒక బ్రిడ్జ్‌లా వాడతాను.
అరవింద్ పాత్రకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. మిమ్మల్ని విమర్శించే వారు కూడా పొగిడేస్తున్నారు కదా?..
కంటెంట్ క్రియేషన్స్‌లో ఒకే రకమైన పాత్రను పోషించగలను. కానీ సిరీస్, సినిమా వరకు వచ్చే సరికి రకరకాల పాత్రలను పోషించే అవకాశం వస్తుంది.
దర్శకుడు ఆదిత్య దేవులపల్లి మీ గురించి ఎంతో గొప్పగా చెప్పారు?..
నాకు మానిటర్ చూసే అలవాటు ఉండదు. కెమెరామెన్‌ని చూస్తేనే విషయం తెలుస్తుంది. ఫస్ట్ టేక్‌లోనే సీన్‌ను పూర్తి చేయాలని అనుకుంటాను.
సోషల్ మీడియాలో మీకోసం నిలబడే మీ ఫ్యాన్స్ గురించి చెప్పండి?..
ఇదంతా ఒక్క రోజులో సంపాదించింది కాదు. నేను చేసిన కంటెంట్‌లో వాళ్లని వాళ్ల చూసుకున్నారు. అలా చూసుకుని కనెక్ట్ అయ్యారు.
.ఖాళీ టైంలో దొర సాయి తేజ ఎలా ఉంటాడు?..
నేను కూడా అందరిలో ఒకడినే. కాకపోతే నాకంటూ ఓ దారి క్రియేట్ చేసుకున్నాను. అది నా ఆర్థిక పరిస్థితుల వల్ల కావొచ్చు, చిన్నప్పటి నుంచి నాకున్న ప్యాషన్ వల్ల కావొచ్చు. ఇక ముందు నన్ను అందరూ కొత్తగా చూస్తారు.
'దందా' టీం గురించి చెప్పండి?..
ఆదిత్య గారు వంద శాతం సక్సెస్ అయ్యారు. పేపర్ మీద రాసుకున్నది అవుట్ పుట్‌గా తీసుకు రావడం అన్నది మామూలు విషయం కాదు. ఆ విషయంలో ఆదిత్య అన్నకు ప్రశంసలు వస్తున్నాయి.
ఫ్యూచర్ ప్లానింగ్ ఏంటి?..
ప్రతీ ఒక్క సాధారణ వ్యక్తి రిలేట్ అయ్యే కథల్ని థియేటర్‌లో చూపించాలని అనుకుంటున్నాను. జీరో టు హీరో అనే పాత్రలను పోషించాలని కోరుకుంటున్నాను.

'స్టువర్టుపురం స్టూడెంట్స్' ట్రైలర్ విడుదల..

బిగ్ బాస్ ఫేమ్ దివి యాక్షన్ అండ్ డాన్స్ హైలెట్ గా తెరకెక్కిన చిత్రం.. శివ సాయి ప్రొడక్షన్స్ పతాక పై డి. నిరీక్షణ సమర్పణలో, నిఖిల్, దివి ప్రధాన పాత్రలో డి. రామకృష్ణ దర్శకత్వంలో నిర్మాతలు ప్రవీణ్ కుమార్ శ్రీనివాస్‌రెడ్డి నిర్మిస్తున్న ఎమోషనల్ యాక్షన్ ఎంటర్టైనర్ స్టువర్టుపురం స్టూడెంట్స్. 80 షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటుంది. కాగా ఈ చిత్ర ట్రైలర్ ను ప్రముఖ దర్శకులు వేణు ఉడుగుల లాంచ్ చేశారు. ట్రైలర్ తో పాటు ఆయన సాంగును కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా వేణు ఉడుగుల మాట్లాడుతూ స్టువర్టుపురం స్టూడెంట్స్ ట్రైలర్ చూశాను .అలాగే సాంగ్స్ కూడా చూశాను. చాలా బాగున్నాయి.ఈ సాంగ్, ఈ ట్రైలర్ నా చేతుల మీదుగా రిలీజ్ చేయటం సంతో షంగా ఉంది. ట్రైలర్ చాలా బాగుంది . అన్నారు. చిత్ర దర్శకుడు రామకృష్ణ మాట్లాడుతూ మా సినిమా ట్రైలర్ విడుదల కోసం అడిగిన వెంటనే కాదనకుండా తన ఆఫీస్ కు పిలిపించుకుని మా ట్రైలరు సాంగ్ ను ఆవిష్కరించిన దర్శకులు వేణు ఉడుగులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. హీరోయిన్ దివి మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే ఎంతో రెస్పెక్ట్ ఇచ్చి మా ట్రైలరు సాంగ్‌ని రిలీజ్ చేసిన వేణు ఉడుగులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

'పళ్ళ బురుసు' నవ్వులు పూయించే ట్రైలర్

అన్నపూర్ణ స్టూడియోస్, నిశిది స్టూడియోస్ సంయుక్తంగా సమర్పిస్తూ నిర్మిస్తున్న కుటుంబ కథా చిత్రం 'పళ్ళ బురుసు'. ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణాని నిర్మాతలు. ఉదయ్ చౌహాన్ రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, గోమతి, ప్రజ్వల్ యాద్మ, సుజాత కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 14న సినిమా విడుదల కానుండగా, తాజాగా కింగ్ నాగార్జున అక్కినేని ఈ చిత్ర ట్రైలర్‌ను లాంచ్ చేశారు.ఈ సందర్భంగా కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలం లచ్చపేట గ్రామ ప్రజలందరికీ నా నమస్కారం. 'పళ్ళ బురుసు' సినిమా షూటింగ్ లచ్చపేట గ్రామంలోనే జరిగింది. అందుకే ఈ ట్రైలర్‌ను ముందుగా మీ అందరికీ చూపించి విడుదల చేయాలనుకున్నాం. ట్రైలర్ లాంచ్ సందర్భంగా లచ్చపేట గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఓ తండ్రి తన కొడుకుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ట్రైలర్ ఆసక్తికరంగా ప్రారంభమవుతుంది. కారణం ఏమిటంటే... తనకు టూత్‌బ్రష్ కొనివ్వలేదని కొడుకుపై కేసు పెట్టడం. ఇంత చిన్న విషయానికి ఫిర్యాదు చేయడమేంటని పోలీసులు సర్ ప్రైజ్ గురవుతారు. ట్రైలర్ ముందుకు సాగేకొద్దీ తండ్రికొడుకుల మధ్య పెరిగిన భావోద్వేగ, ఒకరినొకరు అర్థం చేసుకోలేని పరిస్థితి హృదయాన్ని తాకేలా చూపించారు. సినిమా టోగ్రాఫర్ వినోద్ కె. బంగారి గ్రామీణ నేపథ్యాన్ని సహజత్వంతో అద్భుతంగా ఆవిష్కరించగా, పవన్ సీహెచ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ వినోదం, భావోద్వేగాలను ఎలివేట్ చేసింది.

8-8Pg8exHMNWJQE:8-8Pg8exHMNWJQE.qxd 8/8/2026 12:04 AM Page 1

అసెంబ్లీ ఆవరణలో ఘనంగా బోనాల పండుగ

పాల్గొన్న మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 7: శాసనసభ ఆవరణలోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో శుక్రవారం ఆషాఢ మాసం బోనాల పండుగ ఘనంగా జరిగింది. లెజిస్లేటివ్ సెక్రెటేరియట్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కౌన్సిల్ సెక్రెటరీ డాక్టర్ వి. నరసింహా చార్యులు, అసెంబ్లీ కార్యదర్శి రేండ్ల తిరుపతి లెజిస్లేటివ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా లెజిస్లేటివ్ ఉద్యో గులు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాలు, వివిధ వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న ప్రముఖులు ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ శాంతులతో జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని చైర్మన్ సుఖేందర్‌రెడ్డి,, స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆకాంక్షి ంచారు.

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

కేంద్రానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బిఆర్ అంబేద్కర్ చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం, భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్‌బీఐ) సానుకూల నిర్ణయం తీసుకోవాలని మంత్రి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇదే అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా విజ్ఞప్తి చేసేలా కృషి చేస్తామన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడారు. అనంతరం జంతర్‌మంతర్‌లో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి (సీఏపీఎస్ఎస్) ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధర్నాకు సంఘీభావం ప్రకటించారు. మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అని, ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధ పరిపాలన స్ఫూర్తి భారతదేశ ప్రజాస్వామ్యానికి శాశ్వత దిక్సూచి అన్నారు. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఏర్పాటుకు ముందు జరిగిన ద్రవ్య విధాన చర్చల్లో ఆయన ఆర్థిక ఆలోచనలు, సూచనలు విశేష ప్రభావం చూపాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రతీకగా నిలిచే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించడం ద్వారా రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం పట్ల భారతదేశ నిబద్ధత ప్రపంచానికి మరింత బలంగా చాటిచెప్పినట్లవుతుందన్నారు. మహాత్మా గాంధీకి దేశం ఇచ్చిన గౌరవం మాదిరిగానే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు తగిన జాతీయ గౌరవం దక్కాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

దివ్యాంగులతో మాట్లాడుతున్న డా.జి.చిన్నారెడ్డి,విద్యాసాగర్.

దివ్యాంగులకు అండగా ఉంటా

సిఎం ప్రజావాణి ఇన్‌చార్జి జి.చిన్నారెడ్డి

హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 7, ప్రభాతవార్త: ప్రమాదాల్లో వెన్నెముక దెబ్బతిని నడవలేని దివ్యాంగులకు ప్రస్తుతం చెల్లిస్తున్న పెన్షన్ ను రూ 4,016ల నుంచి రూ 15,000లకు ఎపి రాష్ట్రంలో మాదిరిగా పెంచాలని కోరుతూ దివ్యాం గులు మూడు చక్రాల సైకిళ్లపై సిఎం ప్రజావాణిలో ఇన్‌చార్జి డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి కె.విద్యాసాగర్‌కు విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు వారు దరఖాస్తును అందజేసారు. శుక్రవారం మహాత్మాజ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన 245వ సిఎం ప్రజావాణి కార్యక్రమంలో పెద్దఎత్తున వెన్నెముక దెబ్బతిన్న దివ్యాంగులు మూడు చక్రాల సైకిళ్లపై సిఎం ప్రజావాణికి వచ్చారు. ఈ విషయంపై స్పందించిన చిన్నారెడ్డి సంబంధిత సెర్ప్ శాఖ ద్వారా ముఖ్య మంత్రికి ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షఫీ అహ్మద్‌కు భరోసా ఇచ్చారు.

సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 274

ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన 245వ సీఎం ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 274 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖకు సంబంధించి 166 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 30, హోంశాఖకు 13, ప్రవాసీ ప్రజావాణికి 2 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సీఎం ప్రజావాణీ ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి కె.విద్యాసాగర్, దరఖాస్తులను స్వీకరించి ఎండార్స్‌మెంట్ చేసి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ డిగ్రీ, పిజి అడ్మిషన్ గడువు పెంపు

సెప్టెంబరు 9 వరకు రిజిస్ట్రేషన్, ట్యూషన్ ఫీజు చెల్లించడానికి అవకాశం

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ డిగ్రీ (బీఏ/బీకాం/బీఎస్సీ) కోర్సులు, పీజీ (ఎంఏ/ ఎంకాం/ ఎంఎస్సీ, ఎంబీఏ) కోర్సులు, బీఎల్ఐఎస్సీ, డిప్లమాతోపాటు పలు సర్టిఫికెట్ కోర్సుల్లో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పొందడానికి గడువును సెప్టెంబర్ 9 వరకు పొడిగించినట్లు విశ్వవిద్యాలయ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయంలో 2024-25, 2025-26రాల్లో డిగ్రీలో చేరిన ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, అంతకుముందు చేరిన డిగ్రీ, పీజీ విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించలేక పోయిన వారు కూడా సెప్టెంబర్ 9 లోపు ట్యూషన్ ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చని అలా వీలు కాకపోతే నెట్ బ్యాంకింగ్, క్రెడిట్, డెబిట్ కార్డ్, ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా చెల్లించాలని సూచించారు. పూర్తి సమాచారంతోపాటు ఆన్ లైన్‌లో నమోదు తదితర అంశాలపై సందేహాలుంటే సమీపంలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని లేదంటే యూనివర్సిటీ హెల్ప్ డెస్క్ నంబర్లు 040-23680 222/333/444/555తోపాటు టోల్‌ఫ్రీ నెం. 18005990101 లో వాటితోపాటుగా యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లోనూ పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు.

ఏఐ టెక్నాలజీతో జీఎస్టీ వ్యవస్థలో లోపాలకు అడ్డుకట్ట

లీకేజీలను అరికట్టేలా వివిధ ప్రభుత్వ శాఖల మధ్య మరింత సమన్వయం

సీఎం రేవంత్‌రెడ్డితో ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్ భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు7: తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ఖజానాకు జీఎస్టీ రాబడులను పెంచుకోవడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించడం, తద్వారా పటిష్టమైన ప్రణాళికను రూపొందించడంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విస్తృత చర్చలు జరిపారు. శుక్రవారం ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో ముఖ్య మంత్రితో ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్ భేటీ అయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడంపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. ముఖ్యంగా జీఎస్టీ, ఎక్సైజ్ శాఖల్లో చేపట్టాల్సిన సంస్కరణలపై అరవింద్ సుబ్రమణియన్‌తో చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరుకునేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లే దిశగా జీఎస్టీ అధికారులకు ప్రత్యేక ఏఐ ఆధారిత సమాచారంతో ప్రక్రియను సులభతరం చేసే వ్యవస్థను తేనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియతో వ్యాపారాలకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా ఉండాలని సీఎం సూచించారు.

రాష్ట్ర ఖజానాకు రాబడి పెంచుతూనే సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)ను మెరుగు పరిచేలా టెక్నాలజీ వాడకం ఉంటోందని సుబ్రమణియన్ వివరించారు. ప్రధానంగా భవన, నిర్మాణ సామగ్రి విషయంలో లీకేజీలను అరికట్టే విధంగా మున్సిపల్, రేరా, పంచాయతీ రాజ్, విద్యుత్, ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖల మధ్య ఏఐ సాయంతో సమన్వయం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. భారీ భవనాలు, కాంట్రాక్టు పనులకు సంబంధించిన అనుమతుల దరఖాస్తు దశలోనే నిర్మాణ సామాగ్రి అవసరాలను, దానికి అనుగుణంగా పన్నుల అంచనాలు వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ డేటా తోపాటు మీసేవా, ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ వివరాలను సైతం సమీక్షించి చేసే పరిపాలనలో ఉపయోగ పడుతుందని సీఎం చెప్పారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు కె. రామకృష్ణా రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, కమర్షియల్ టాక్స్ ఎక్సైజ్ సెక్రటరీ రఘునందన్ రావు, ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీని సందర్శించిన ఒడిశా అసెంబ్లీ స్టాండింగ్ కమిటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు7: స్టడీ టూర్లో భాగంగా తెలంగాణ శాసనమండలి, శాసన సభను ఒడిశా అసెంబ్లీ శాఖల సంబంధిత స్టాండింగ్ కమిటీ శుక్రవారం సందర్శించింది. ఒడిస్సా స్టాండింగ్ కమిటీ చైర్మన్ సుధీర్ రంజన్ పథజోషి నేతృత్వంలో విచ్చేసిన సభ్యులకు శాసనమండలి సమావేశ మందిరంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, శాలువాలతో సన్మానించి మెమొంటోలు బహుకరించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ వి.నరసింహా చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి, లెజిస్లేటివ్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ, ఒడిస్సా రాష్ట్రాల శాసనసభలలో కమిటీల ఏర్పాటు, పనితీరుపై సమావేశంలో చర్చ జరిగింది.

సిఎం రేవంత్ ఒత్తిడితోనే పోలవరం-బనకచర్లపై కేంద్రం వెనక్కి

ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒత్తిడితోనే పోలవరం-బనకచర్ల విషయంలో కేంద్రం వెనక్కి తగ్గందనీ ప్రతిపక్షాలు చేసే విష ప్రచారంను కాంగ్రెస్ శ్రేణులు తిప్పి కొట్టాలని భువనగిరి ఎంపి చామలకిరణ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఢిల్లీలో శక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో ప్రచారంతో తెలంగాణ ప్రజలను మభ్యదుతామని బిఆర్ఎస్ భావించడం మూర్ఖత్వం అని అన్నారు. తెలంగాణకు 200 టిఎంసి ల నీటి విషయంలో వాస్తవాలను ప్రజలకు చెప్పాలని బిఆర్ఎస్ నేతలకు హితవు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై జరుగుతున్న ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఒక్కటే అనిప్రతిపక్షాలు చేసే విష ప్రచారం తిప్పకొట్టడం ప్రతి కాంగ్రెస్ నేతకు బాధ్యత ఉందని అన్నారు. జిల్లా, మండల స్థాయిలో స్పోక్స్ పర్సన్లను నియమిస్తామని తెలిపారు. మండల అధ్యక్షులు వారానికి ఓ సారి ప్రెస్ మీట్ పెట్టాలని వారిని ఆదేశించారు.

విద్యా వ్యవస్థలో నాణ్యత, స్కిల్ డెవలప్‌మెంట్ పెంపుపై సిఎం రేవంత్ దృష్టిపెడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి విద్యార్థులకు వ్యతిరేకం కాదనీ విద్యా వ్యవస్థను రేవంత్ రెడ్డి గాడిలో పెడుతున్నారనీ అన్నారు. తెలంగాణలో పరీక్ష పేపేర్లు బిఆర్ఎస్ హయాంలోనే లీక్ అయ్యాయి అంటూ లీకేజిల చిట్టాను చదివారు. గత ప్రభుత్వ హయాంలోనే టిపిఎస్‌సి టెన్త్ పేపర్లు లీకు అయ్యాయని గుర్తు చేశారు. తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా గంటల్లోనే తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన వివరించారు. బిఆర్ఎస్, బిజెపి తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు.

తెలంగాణ పిసిసి మీడియా, పబ్లిసిటీ సెల్ చైర్మన్‌గా తనను నియమించినందుకు ఎఐసిసి అగ్రనేతలు, సిఎం రేవంత్ రెడ్డితోపాటు టిపిసిసి ప్రెసిడెంట్‌కు ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. బావా, బామ్మర్దులు మరోసారి నీళ్ల పేరుతో తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టి సెంటిమెంట్ ను తెరపైకి తేవాలని చూస్తున్నారనీ అన్నారు. బిఆర్ఎస్, బిజెపి చెడు ప్రచారాన్ని తిప్పికొడతామనీ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డిపై బురద చల్లడం కెటిఆర్, హరీశ్‌రావు లక్ష్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకు రావడంలో బిఆర్ఎస్ ఫెయిల్ అయిందనీనిజాం నవాబులాగా పదేళ్లు కెసిఆర్ పాలన చేశారనీ అన్నారు. ప్రజలకు కష్టాలు వస్తే ఆనందం పొందే బుద్ధి కెటిఆర్, హరీశ్‌రావు మానుకోవాలనీ హితవు చెప్పారు.

చేనేత రంగాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు మంత్రి పొన్నం శుభాకాంక్షలు

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని చేనేత కార్మికులు, వారి కుటుంబ సభ్యులందరికీ బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చేనేత మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, మన కళాత్మకతను ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప వారసత్వం చేనేత అని కొనియాడారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ఈ రంగాన్ని నిలబెడుతున్న ప్రతి చేనేత కార్మికుడి కృషి అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, చేనేత కార్మికుల సంక్షేమం, ఉపాధి భద్రత, ఆదాయ వృద్ధి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ అన్ని వేళలా చేనేత కార్మికులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు. చేనేత రంగం మరింత అభివృద్ధి చెందాలని, ప్రతి చేనేత కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి స్తూ చేనేత కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు.

గిరిజన సంక్షేమానికి కేంద్రం మరింత అండగా నిలవాలి

రూ.452.05 కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి

ఢిల్లీలో కేంద్ర గిరిజన శాఖ మంత్రి జ్యువెల్ ఓరంతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ భేటీ

హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త: రాష్ట్ర గిరిజనుల సంక్షేమం, విద్యాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కీలక అంశాలపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ఢిల్లీలో కేంద్ర గిరిజన శాఖ మంత్రి జ్యువెల్ ఓరంను కలిసి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర నిధులను తక్షణమే విడుదల చేయాలని, గిరిజన సంక్షేమ పథకాలకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని మంత్రి అడ్లూరి కేంద్రాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి విడుదల శాఖకు సంబంధించిన పెండింగ్ నిధులను మొత్తం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలైన రోడ్లు ఇతర అవసరాల కోసం కేంద్రం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి గిరిజన ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించాలని కేంద్ర మంత్రి కోరినట్టు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. అలాగే హైదరాబాదులో గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని హైద్రాబాద్ లో ఏర్పాటు చేస్తానని అడ్లూరి లక్ష్మణ్ కోరగా కేంద్రమంత్రి తప్పకుండా హాజరవుతానని తెలిపారన్నారు. ఆర్టికల్-275(1) కింద అదనంగా రూ.70 కోట్ల నిధులు ఆర్టికల్-275(1) కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు రూ. 98.37 కోట్లు మంజూరయ్యాయని అయితే 2025-26లో రూ.35.26 కోట్లు, 2026-27లో రూ.32.10 కోట్లు మాత్రమే మంజూ రయ్యాయని మంత్రి వివరించారు. గతంతో పోలిస్తే నిధులు గణనీయంగా తగ్గిన నేపథ్యం లో రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా రూ.70 కోట్లు మంజూరు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. గిరిజనులు అధికంగా నివసించే 428 గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం అమలవుతున్న ప్రధాన్ మంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజన (పిఏఏజీవై) పథకం కింద మిగిలిన రూ.11.77 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. గిరిజన విద్యార్థుల ఉన్నత విద్యకు ఆటంకం కలగకుండా 2024- 25, 2025-26 బకాయిలతోపాటు 2026-27 సంవత్సరానికి సంబంధించిన ప్రతిపాదనల మేరకు రూ. 452.05 కోట్ల కేంద్ర వాటాను విడుదల చేయాలని మంత్రి కోరారు.

చేనేత కార్మికుల సంక్షేమమే పరమావధి

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు

కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలకు సత్కారం

రైతన్న, నేతన్నకు అండగా నిలిచే ప్రభుత్వం మాది: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు7: దేశానికి అన్నం అందించే రైతన్నకు, వస్త్రం అందించే నేతన్నకు ఒకేసారి ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమంతో పాటు చేనేత రంగ పునరుజ్జీవనాన్ని కూడా సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కారాలకు ఎంపికైన చేనేత కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు. చేనేత రంగ అభివృద్ధికి వారు అందిస్తున్న విశిష్ట సేవలు కొత్త తరానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.

అనంతరం పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నైపుణ్యమైన చేనేత కళాకారులు ఏర్పాటు చేసిన 100కు పైగా స్టాల్స్‌ను సందర్శించి, వారి చేతి పనితనం, సంప్రదాయ నైపుణ్యం, ఆధునిక డిజైన్ల సమన్వయంతో రూపొందించిన వస్త్రాలను పరిశీలించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీతలు రూపొందించిన ప్రత్యేక చేనేత ఉత్పత్తులను ఆసక్తిగా వీక్షించి, వారి ప్రతిభను అభినందించారు. ఈ ప్రదర్శన ఆగస్టు 7 నుంచి 16 వరకు కొనసాగుతుందని, ప్రజలు పెద్ద ఎత్తున సందర్శించి చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని మంత్రి పిలుపునిచ్చారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మంత్రి వివరించారు. రెండేళ్ల కాలపరిమితితో ..నేతన్న పొదుపు పథకం.. అమలవుతోందని, ..నేతన్నకు భద్రత.. పథకం ద్వారా మరణించిన చేనేత కార్మికుడి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సాయం అందిస్తున్నామని తెలిపారు. చేనేత రుణమాఫీ కోసం రూ.49.27 కోట్లు విడుదల చేశామని, ..నేతన్న భరోసా.. పథకం కింద చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.18 వేల చొప్పున, అనుబంధ కార్మికులకు రూ.6 వేల చొప్పున ఆర్థిక సాయం అందించేలా రూ.15 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా ..నేతన్నకు చేయూత.. కింద రూ.304 కోట్లు, మరమగ్గ కార్మికుల సంక్షేమం కోసం రూ.44 కోట్లు, ..నేతన్న భద్రత.. కోసం రూ.20 కోట్లు విడుదల చేశామని మంత్రి తెలిపారు. వేములవాడలో రూ.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన యార్న్ డిపో ద్వారా ఇప్పటివరకు 3096 మెట్రిక్ టన్నుల నూలును మాక్స్ సంఘాలకు క్రెడిట్ పద్ధతిలో సరఫరా చేశామని చెప్పారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన రూ.500 కోట్ల బకాయిలతో పాటు మొత్తం రూ.980 కోట్లు విడుదల చేసి చేనేత రంగానికి ఆర్థిక ఊతం కల్పించామని వెల్లడించారు. దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్య వ్యవస్థను పునరుద్ధరించామని మంత్రి తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, మార్కెటింగ్, ఆధునికీకరణ, సామాజిక భద్రత వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం సంపూర్ణ అండగా ఉంటుందని, నేతన్నకు ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్, టెస్కో అధికారులు, చేనేత రంగ ప్రముఖులు, అవార్డు గ్రహీతలు, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న ప్రభుత్వం

పండుగ సాయన్న విగ్రహం తొలగింపుపై తీవ్రఆగ్రహం

అక్రమ అరెస్టులతో గొంతు నొక్కలేరు: మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఊర్కొండ, ఆగస్టు 7, ప్రభాతవార్త: అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పూర్తిగా అరాచక పాలన సాగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు ధ్వజమెత్తారు. శుక్రవారం ఊర్కొండ పోలీస్ స్టేషన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. లింగాల మండలం కొత్తకుంటపల్లి గ్రామంలో ఐదు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసుకున్న పండుగ సాయన్న విగ్రహాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకే అక్రమంగా తొలగించారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో ఉన్న ముదిరాజ్ సోదరుల మనోభావాలను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్యగట్టి వ్యవహరిస్తోందని మండిపడ్డారు. లింగాల మండల కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహాన్ని తొలగించి ముదిరాజుల గొంతునొక్కాలని చూస్తోందని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ముదిరాజులకు సంఘీభావం తెలపడానికి వెళ్తున్న తనను కొత్త గేట్ వద్ద ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అక్రమంగా అదుపులోకి తీసుకొని ఊర్కొండ పోలీస్ స్టేషన్‌కు తరలిం చారని తెలిపారు. అచ్చం పేట నియోజక వర్గంలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజలు నిరసన తెలిపినా అణచి వేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని విమర్శిం చారు. గువ్వల బాలరాజు కనిపిస్తే చాలు, ప్రజల సమస్యలను వెలికితీస్తాడనే భయంతోనే నాయకులను, ప్రజలను అణిచివేసే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం జిల్లా అధ్యక్షులు నరేష్ చారి, కల్వకుర్తి, ఊర్కొండ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

‘ఫీజుల బకాయి - బిజెపి లడాయి’ ఉద్యమానికి విద్యార్థుల అపూర్వ స్పందన

1,40,985 సంతకాలు సేకరించిన బిజెవైఎం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఆగస్టు 7: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ‘ఫీజుల బకాయి - బిజెపి లడాయి’ ఉద్యమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. ‘వన్ డే వన్ లాక్ సిగ్నేచర్’లో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కళాశాలలు, విశ్వవిద్యాలయాల వద్ద నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో విద్యార్థులు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో పాల్గొన్నారు. లక్ష సంతకాల లక్ష్యాన్ని అధిగమిస్తూ ఒక్కరోజులోనే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం-1,40,985.. మంది విద్యార్థులు సంతకాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు వ్యతిరేకంగా తమ నిరసనను నమోదు చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుండే మాట్లాడుతూ ఒక్కరోజులో 1,40,985 మంది విద్యార్థులు చేసిన సంతకాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతకు, విద్యార్థుల ఆవేదనకు నిదర్శనం. ఈ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును నిరక్ష ్యంగా చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాక వేలాది మంది విద్యార్థులు కళాశాలల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ప్రభుత్వాన్ని విద్యార్థులు ఎన్న టికీ క్షమించరని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా యువతను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభు త్వం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతమైన విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

8 CTR 5:8 CTR 5.qxd 8/7/2026 11:10 PM Page 1

తిరుపతి డివిజన్

చేనేత రంగానికి చేయూతనివ్వాలి : బిజెపి నాయకులు

తిరుపతి,ఆగస్టు 7(ప్రభాతవార్త): స్థానికంగా తయారయ్యే చేనేత వస్త్రాల కొనుగోలుకు ప్రజలు అధిక ప్రాధాన్యతనివ్వాలని అప్పుడే చేనేత రంగం అభివృద్ధిచెందుతుందని బిజెపి నేత గుండాల గోపీనాథరెడ్డి అన్నారు.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి నాయకులు స్థానిక గాంధీ రోడ్ లోని గ్రామ ఉద్యోగ్ ఖాది బండారు నందు చేనేత వస్త్రాలను కొనుగోలుచేశారు. దేశ ప్రధాని మోదీ చేనేతరంగానికి చేయూతనివ్వాలని సంకల్పంతో చేనేత వస్త్రాలను కొనుగోలుచేయాలని పిలుపునిచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్, లోక ప్రభాకర్ నాయుడు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఏ వన్ మస్తాన్, ఏరియా స్వామి రామ్ కుమార్, దుకాణ యజమాని వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కోడూరు బాలసుబ్రమణ్యంతో...మండలి బుద్ధ ప్రసాద్

తిరుపతి,ఆగస్టు 7(ప్రభాతవార్త): తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ శుక్రవారం తిరుపతి లో డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై, కూటమి ప్రభుత్వం చేస్తున్న సుపరిపాలన పైనా చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుల్లెట్ రమణ,వి.పుష్పవతియాదవ్, పెరుమాళ్ మధు, ప్రమోద్, రత్నం,సతీష్,నంద గోపాల్,ఖాజా పాల్గొన్నారు.

డిజిటల్ మీడియాపై అవగాహన

తిరుపతి,ఆగస్టు 7(ప్రభాతవార్త): పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్,వివేకానంద కేంద్రం తిరుపతి ఆధ్వర్యంలో యువ నేతృత్వ ఉద్యమం లో భాగంగా డిజిటల్ మీడియా ఇంపాక్ట్ ఆన్ యూత్ అనే విషయంపై రీల్ మేకింగ్ పోటీలు జరిగాయి. కేఎంఎం కాలేజ్ ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు ,వివేకానంద కేంద్ర సభ్యురాలు పరమేశ్వరి రీల్ మేకింగ్ ఆన్ డిజిటల్ మీడియా ఇంపాక్ట్ ఆన్ యూత్ అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్ రేణుక సహకారంతో డాక్టర్ వై అనిత ఆధ్వర్యంలో జరిగింది.

తల్లి పాల విశిష్టతపై అవగాహన

తిరుపతి,ఆగస్టు 7(ప్రభాతవార్త):

పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్రం ప్రాజెక్ట్ అసోసియేట్ డాక్టర్ టి. చైతన్య తాటితోపులోని ప్రైమరీ హెల్త్ సెంటర్లో తల్లిపాల విశిష్టతపై అవగాహన చేశారు. గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు గ్రామ మహిళలకు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లి పాల విశిష్టతపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. టి చైతన్య, కె.ధనలక్ష్మి ్మ, డాక్టర్ యూసఫ్ షరీ, బేబీ రాణి,ఆశా వర్కర్లు, మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్ డాక్టర్ ఎం ఇంద్రాణి, పాల్గొన్నారు.

కపిలతీర్థంలో...మార్మోగిన హరోహర

తిరుపతి,ఆగస్టు 7(ప్రభాతవార్త: తిరుపతి కపిలేశ్వర స్వామి ఆలయంలో ఆడికృత్తిక సందర్భంగా ఆలయంప్రాంగణం హరోంహర నామస్మరణతో మార్మోగింది. అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధల మధ్య అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు ఆలయం భక్తజన సందోహంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సాయంత్రం వళ్ళీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు అనుగ్రహించారు.

పార్టీ మండల యువత కార్యదర్శిగా జయకుమార్

విజయపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త: మండల తెలుగుదేశం పార్టీ యువత కార్యదర్శిగా మహారాజుపురం గ్రామ పంచాయతీకి చెందిన జయకుమార్ నియమితులయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్కి, ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ చినబాబు తదితరులకు, సహకరించిన మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తనవంతు సాయశక్తుల కృషి చేస్తానని స్పష్టం చేశారు. నూతనంగా నియమితులైన జయకుమార్ను మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

పరిసరాలపరిశుభ్రతపై కళాజాత

విజయపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త: మండలంలోని శ్రీహరిపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పరిసరాల పరిశుభ్రతపై పంచాయతీరాజ్శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ రథం కళాజాత కళాకారుల బృందం సభ్యులతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ప్లాస్టిక్ వస్తువులను నిషేదించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేంద్రరెడ్డి, సిబ్బంది శ్రీనివాసులు, కళాకారులు గోపినాథ్, శివ, ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకమరాజు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాధాకుమారి,జ్ఞానప్రసాద్, గోపి, విజయకుమార్, పయని, బాబు, విజయవర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

విజయపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త: విజయపురం అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. అంతకు ముందు ఐసీడీఎస్ అధికారులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ మండల సూపర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు హైమావతి, విజయ, వనిత, విక్టోరియా, కల్పన, శాంతి, అముద, ఏఎన్ఎం శాంతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరుతడి పంటల సాగుకు రైతులు మక్కువ చూపాలి

– వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచనలు

విజయపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆరుతడి పంటల సాగుకు రైతులు మక్కువ చూపాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు పలు సలహాలు, సూచనలను అందించారు. ఎల్నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లాలోని విజయపురం మండలంలోని ఆలపాకం గ్రామంలో పంటలను ఎలా కాపాడుకోవాలో రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు ఏ.రామకృష్ణ రావు, ప్రొఫెసర్ మోహన్నాయుడు, వెంకట సుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి టి.వి.ఎస్.రజని, జి.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్, వ్యవసాయ పాలిటెక్నిక్ పశు వైద్యాధికారి సుజాత, రైతు సాధికారిక సంస్థ సిబ్బంది, రుక్మిణీ, వ్యవసాయ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు కలసి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి శైలజ, రాస్ కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాసులు, పి.మహేశ్వర్రెడ్డి, రైతు సాధికారిక సంస్థ అధికారి రుక్మిణీ, శాస్త్రవేత్తలు దేవకి, విశ్వనాథ్, హేమలత, భారతి, అమరావతి, రైతు సాధికారిక సంస్థ సిబ్బంది, రైతు సేవ కేంద్రం వీఏఏలు ప్రియ, ప్రశాంత్, స్థానిక రైతులు, ఎస్వీ వ్యవసాయ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం సీఎంనే సాధ్యం

విజయపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం సీఎం చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని కోసల నగరం పీఏసీఎస్ అధ్యక్షుడు బాబుయాదవ్ పేర్కొన్నారు. రెండేళ్ళ నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలపై ముద్రించిన పోస్టర్లను శుక్రవారం మండలంలోని కోసలనగరం పంచాయతీలో ఇంటింటికి వెళ్లి పంచిపెట్టారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పథకంలో చదువుకునే ప్రతి ఒక్కరికి 13 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిజిస్ట్రార్పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

-జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్కు విద్యార్థి సంఘాల ఫిర్యాదు

తిరుపతి విద్య, ఆగస్టు 7 ప్రభాతవార్త : ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాల నాయకులు జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్కు ఫిర్యాదు చేశారు. వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షుడు మన్నం ప్రేమ్ కుమార్, భారతీయ దళిత విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ యుగంధర్, జాతీయ ద్రావిడ విద్యార్థి సమైక్య వ్యవస్థాపక అధ్యక్షుడు కోలార్ పరమేష్, బీజేఆర్ఎస్ఎఫ్ నాయకుడు కె.ఎం.అర్జున్ తదితరులు జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు సమర్పించిన వినతిపత్రంలో ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ను విద్యార్థుల సమస్యలపై కలిసేందుకు వెళ్లిన సమయంలో దళిత విద్యార్థుల పట్ల కులవివక్షతో దుర్భాషలాడి అవమానించారని ఆరోపించారు. ఈ ఘటనపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.బాధ్యులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను డిమాండ్ చేశారు.

భక్తులను కటాక్షించిన కన్యకా పరమేశ్వరి

తిరుచానూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ మాడవీధిలో కొలువైన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం నందు ఆషాడ శుక్రవారం సందర్భంగా శ్రీ పద్మావతి ఆర్యవైశ్య మహిళా మండలి మరియు మహిళా కిరణాల చే అమ్మవారికి శాకంబరీ అలంకారము గావించినారు.కన్యకా పరమేశ్వరి అమ్మవారిని వివిధ రకములైన కూరగాయలతో అమ్మవారికి అలంకరణ చేశారు.అనంతరం భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తిరుచానూరు శ్రీ పద్మావతి ఆర్యవైశ్య ఎన్ ఏ ఎస్ కార్యవర్గం, మహిళా మండలి సభ్యులు ఇందిరా, శైలజ, సరళ కృష్ణ, సూర్య కుమారి, స్వర్ణలత మరియు మహిళా కిరణాల సభ్యులు రమ్య దేవి, అపర్ణ, ప్రతిమ, రేవతి, యువ కిరణాల సభ్యులు పాల్గొన్నారు

ఓటర్ల జాబితా తయారీలో జాగ్రత్తగా వ్యవహరించాలి

-నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి

తిరుపతి కార్పొరేషన్,ఆగస్టు 7 ప్రభాతవార్త :పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీలో అధికారులు, సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి తెలిపారు. 167 తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో బి.ఎల్.ఓ. లు, సూపర్వైజర్లకు మరియు అడిషనల్ డ్రాఫ్ట్ రోల్ తరువాత చేయు కార్యాచరణపై కచ్చపి ఆడిటోరియం లో శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు.ముసాయిదాకు ముందు కాలంలో చేసిన పనుల గురించి వివరించారు. ముసాయిదాకు ముందు కాలంలో, 2025 తుది ఓటర్ల జాబితాలోని ఓటర్లను 2002 ఓటర్ల జాబితాతో మ్యాప్ చేయడం జరిగిందని తెలిపారు. నోటీసులను జారీ చేయడం, ఓటర్ల వ్యక్తిగత హాజరు కోసం విచారణలను షెడ్యూల్ చేయడం మరియు అవసరమైన పత్రాలను అందించడం గురించి వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో అడిషనల్ ఏఈఆర్వో లు అమరయ్య, సురేష్ బాబు, శ్యాంసుందర్, ఈడిటి సుధాకర్ నాయక్, ఏఈఆర్వో లు, బి.ఎల్.ఓ లు పాల్గొన్నారు.

మేజర్ పంచాయతీలో...మేజర్ కష్టాలు

తిరుచానూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త: తిరుచానూరు పంచాయతీ అనగానే వెంటనే గుర్తుకు వచ్చే విషయం పార్కింగ్ టెండరు మరియు పలు పంచాయతీ టెండర్లు. ఇదంతా నిన్నటి వరకు కానీ నేడు ఎవరు ఊహించని విధంగా పంచాయితీ పరిధిలోని వీధిలైట్లు, రక్షి త మంచినీటి సరఫరా పరికరములు, స్టేషనరీ సామాగ్రి మరికొన్ని పారిశుద్ధ్య పనులకు సంబంధించిన టెండర్ ఈరోజు నిర్వహించారు. టెండర్కు ఎవరు హాజరు కానందున మరొక వారం గడువు టెండర్కి పొడిగించడం జరిగినది. టెండర్లకు పోటీపడే కాంట్రాక్టులు ఎవరు కూడా పాల్గొనక పోవడం అందరికీ ఆశ్చర్యంగా ఉంది. గతంలో పాల్గొన్న టెండర్ల బిల్లులు సరిగ్గా రాకపోవడం ఇందుకు కారణం అని కొందరు పేర్కొం టున్నారు. కారణం ఏదైనాప్పటికీ టెండర్ ప్రక్రియ పొడిగించడంతో తిరుచానూరు గ్రామ ప్రజలు మరికొన్ని రోజులు పారిశుద్ధ్య సమస్యలు ఎదుర్కొనాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు

తల్లిపాల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన

రేణిగుంట, ఆగస్టు 7 ప్రభాతవార్త: ప్రపంచ తల్లిపాల వారోత్సవం-2026 సందర్భంగా రేణిగుంట సమీపంలోని శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్, హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై పోస్టర్ పోటీలు నిర్వహించారు. తల్లిపాల ద్వారా శిశువుల ఆరోగ్య పరిరక్షణ, తల్లుల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా వైద్యులు తెలిపారు. ఫైనల్ ఎంబీబీఎస్ పార్ట్-2, నర్సింగ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తల్లిపాల అవసరం, శిశు సంరక్షణ, పోషకాహార ప్రాధాన్యాన్ని ప్రతిబింబించేలా ఆకర్షణీయమైన పోస్టర్లను రూపొందించి ప్రదర్శించారు. విద్యార్థుల సృజనాత్మకత, సామాజిక బాధ్యతను చాటిచెప్పేలా పోస్టర్లు ఆకట్టుకున్నాయి. ప్రతి శిశువుకు జననం తర్వాత తొలి ఆరు నెలలపాటు తల్లిపాలు మాత్రమే అందించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందని వైద్యులు వివరించారు. కార్యక్రమాన్ని గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ భార్గవి, కమ్యూనిటీ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ విష్ణు పర్యవేక్షి ంచగా, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ చరణ్, డాక్టర్ ముద్దుకృష్ణసహకరించారు.విద్యార్థుల చురుకైన భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

డ్రగ్స్ కేసులో అర్బన్ పోలీసులు పురోగతి

-సూత్రధారి నైజీరియన్ను త్వరలో అరెస్టు చేస్తాం:సీఐ

రేణిగుంట, ఆగస్టు 7 ప్రభాతవార్త: రేణిగుంట అర్బన్ పోలీసులు తిరుపతి ఎస్పీ సుబ్బరా యుడు, రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు ఆదేశాలతో డ్రగ్స్ కేసులో రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర నేతృత్వంలో పురోగతి సాధించి మరో నిందితుడు గొడుగు చింత వినోద్కుమార్ను అర్బన్ ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి అదుపులోకి శుక్రవారం రిమాండ్కు పంపారు. రేణిగుంట రైల్వే స్టేషన్ కార్ పార్కింగ్ వద్ద గత కొద్దిరోజుల క్రితం డ్రగ్స్ విక్రయించే ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్కు పంపిన విషయం పాఠకులకు విధితమే. వారిలో ఒక నిందితుడు పరారీ అయ్యాడు. అతని కోసం పోలీసులు వేట ప్రారంభించారు. రేణిగుంట రమణ విలాస్ సర్కిల్ వద్ద శుక్రవారం పారిపోయిన నిందితుడైన చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం పోతు కనుమ గ్రామానికి చెందిన గొడుగు చింత వినోద్ కుమార్ ను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు పంపారు. వినోద్ కుమార్ బెంగళూరులో రాపిడో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వాట్సాప్ ద్వారా పరిచయమైన బెంగళూరులో ఉన్న నైజీరియా దేశానికి చెందిన వ్యక్తి వద్ద నుండి తక్కువ ధరకు మెత్ డ్రగ్ ను కొనుగోలు చేసి తిరుపతిలో ఉన్న తన మిత్రుడు గుణశేఖర్ కు అధిక ధరకు విక్రయిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తెలిసింది. డ్రగ్స్ సరఫరాలో ప్రమేయం ఉన్న వారి నెట్వర్క్ ను చేదిస్తామని ప్రధాన వ్యక్తిని అదుపులోకి తీసుకోవడానికి సాంకేతిక పరమైన పరిజ్ఞానంతో ప్రత్యేక బృందాలను నియమించామని త్వరలో అందరిని సూత్రధారితో సహా అరెస్టు చేస్తామని అర్బన్ సీఐ ధీమా వ్యక్తం చేశారు. ఈ కేసులో అత్యంత నైపుణ్యం ప్రదర్శించిన సిబ్బంది మురళి, రమేష్, రాజశేఖర్, శ్రీను, గౌరీ నాయుడు, బారుషా, చలపతి లను అభినందిస్తూ వారి పేర్లు రివార్డుల నిమిత్తం ఎస్పీకి పంపుతామన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాలైన గంజాయి, డ్రగ్స్, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విషయమై తిరుపతి జిల్లా ఎస్పీ చాలా నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నారన్నారు. మాదక ద్రవ్యాలను సరఫరా, అమ్మినా, ఉత్పత్తి చేసినా, సేవించినా చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. మత్తు పదార్థాల సమాచారం తెలిసినవారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

సుబ్రమణ్యస్వామి ఆశీస్సులుండాలి-డాక్టర్ బాలు

తిరుపతి,ఆగస్టు 7(ప్రభాతవార్త:

ఆడి కృత్తిక సందర్భంగా తిరుపతిలోని వేశాలమ్మ ఆలయంలోని బాల సుబ్రమణ్య స్వామిని కుటుంబ సమేతంగా డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం దర్శించుకున్నారు.దర్శన అనంతరం ఆలయ చైర్మన్ జగదీష్ రెడ్డి అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందచేసి ఆశీర్వచనం

మహిళా ఉద్యోగుల క్రీడా సందడి

తిరుపతి విద్య, ఆగస్టు 7 ప్రభాతవార్త : శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఫౌండేషన్ డే ఉత్సవాల సందర్భంగా ఎస్వీయూ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల కోసం నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్, క్యారమ్స్, చెస్ క్రీడా పోటీలు శుక్రవారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు గుర్రంకొండ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి నెల్లూరు సుబ్రమణ్యం మాట్లాడుతూ ఉద్యోగుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, పరస్పర స్నేహభావం, జట్టుగా పనిచేసే సంస్కృతిని పెంపొందించడంలో క్రీడా పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మహిళా ఉద్యోగుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కోటగారం మురళి, జాయింట్ సెక్రటరీ ముత్తు వేలు, లేడీ రిప్రజెంటేటివ్ కృష్ణకుమారి,ఎస్వీయూ నాన్టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మీడియా కోఆర్డినేటర్ మనోజ్ కుమార్ సింగ్,అసోసియేషన్ సభ్యులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశాలపై...ఉచిత నమూనా పరీక్ష

తిరుపతి విద్య, ఆగస్టు 7 ప్రభాతవార్త :జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2027-28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల సమర్పణ గడువును ఆగస్టు 10 వరకు పొడిగించినట్లు విశ్వం డా. ఎన్. విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విశ్వం విద్యాసంస్థల ఆధ్వర్యంలో నవోదయ-2027 ప్రవేశ పరీక్షపై ఉచిత నమూనా పరీక్షతో పాటు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నవోదయ ప్రవేశ పరీక్షపై విద్యార్థులు, తల్లిదండ్రులకు సమగ్ర అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఉచిత నమూనా పరీక్ష ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. అవగాహన సదస్సులో అర్హతలు, దరఖాస్తు విధానం, పరీక్షా సరళి, సిలబస్, ప్రశ్నల నమూనా, ముఖ్యమైన తేదీలు, పరీక్షకు సన్నద్ధమయ్యే విధానంపై నిపుణులు వివరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల చివరి తేదీ ఆగస్టు 10 కాగా, ప్రవేశ పరీక్ష నవంబర్ 28న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తిరుపతిలో ఆవిష్కరించిన కియా సిరోస్ ఈవీ

తిరుపతి విద్య, ఆగస్టు 7 ప్రభాతవార్త : ఎలక్ట్రిక్ వాహనాల విభాగంలో మరో అడుగు ముందుకేస్తూ కియా మోటార్స్ నూతన కియా సిరోస్ ఈవీ కారును శుక్రవారం తిరుపతిలో ఆవిష్కరించింది. చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిపై ఉన్న హోషి ఆటో ప్రైవేట్ లిమిటెడ్ కియా షోరూంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన మోడల్ను వినియోగదారులకు పరిచయం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీటీఓ కె. మురళిమోహన్ మాట్లాడుతూ పర్యావరణ హిత రవాణాకు ఎలక్ట్రిక్ వాహనాలే భవిష్యత్తని పేర్కొన్నారు. కియా సిరోస్ ఈవీ అత్యాధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాలు, అధిక డ్రైవింగ్ రేంజ్తో వినియోగదారులను ఆకట్టుకునే మోడల్గా నిలుస్తుందని అన్నారు.హోషి ఆటో ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సి. జగన్నాథరెడ్డి మాట్లాడుతూ కియా సిరోస్ ఈవీ రెండు బ్యాటరీ వేరియంట్లలో అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఈ కారులో 30 అంగుళాల ట్రినిటీ పనోరమిక్ డిస్ప్లే, అధునాతన తిదీతిళీ భద్రతా వ్యవస్థ, కియా కనెక్ట్ స్మార్ట్ కనెక్టివిటీ, జీవితకాల బ్యాటరీ వారంటీ, బ్యాటరీ యాజ్ఏసర్వీస్ (బాస్) వంటి ఆధునిక ఫీచర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చెరకు నిరంజన్, సి. భారతి, సి. హోషిమారెడ్డి, సీఐ మంజునాథరెడ్డి, సంస్థ ప్రతినిధులు, నూతన కస్టమర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్వీయూలో లా సెమిస్టర్ పరీక్షల తనిఖీ

-పరీక్షల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన వీసీ నరసింగరావు

తిరుపతి విద్య,ఆగస్టు 7 ప్రభాతవార్త : ఎస్వీయూలో లా కోర్సు విద్యార్థులకు నిర్వహిస్తున్న సెమిస్టర్ పరీక్షలను శుక్రవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య టి. నరసింగరావు పరిశీలించారు. లా విభాగం పరీక్షల ప్రత్యేక అధికారి ఆచార్య సుధాకరయ్యతో కలిసి పరీక్షా కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.పరీక్షలు సజావుగా, నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్న తీరుపై వీసీ సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటనలో జాప్యం లేకుండా విద్యార్థులకు సకాలంలో సేవలు అందించేందుకు ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. ఈ అంశాలపై పూర్తిస్థాయిలో కమిటీ పనిచేస్తోందని వెల్లడించారు.త్వరలోనే లా విభాగంతో పాటు వివిధ పీజీ కోర్సుల తరగతులు, విద్యా పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటా మని ఉపకులపతి పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించడమే విశ్వవిద్యాలయ లక్ష ్యమని తెలిపారు.

చరిత్ర,భక్తి,హాస్యం...ఒకే వేదికపై

-మహతి ఆడిటోరియంలో అలరించిన మూడు నాటికలు

తిరుపతి విద్య, ఆగస్టు 7 ప్రభాతవార్త :

తిరుపతిలోని స్థానిక మహతి ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన నాటికల ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరిత్ర, భక్తి, సామాజిక అంశాలు, హాస్యాన్ని మేళవించిన మూడు విభిన్న కథాంశాలతో రూపొందించిన నాటికలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. కార్యక్రమానికి హాజరైన ప్రేక్షకులు కళాకారుల నటన, సంభాషణలు, ప్రదర్శన తీరును అభినందించారు.సామాజిక స్పృహను కలిగించే అనూహ్యం నాటికలో తల్లిదండ్రుల కష్టార్జిత సంపదను వారసత్వ హక్కుల పేరుతో స్వార్థపూరితంగా దక్కించుకోవాలని ప్రయత్నించే సంతానం ఆలోచనా విధానాన్ని చూపించారు. తల్లిదండ్రుల ప్రేమ, త్యాగాలను గుర్తించకుండా ఆస్తుల కోసం కుటిల వ్యూహాలు పన్నే వారికి గుణపాఠం చెప్పేలా కథ సాగింది. జీవిత చివరి దశలో తల్లిదండ్రులు ఆత్మగౌరవంతో, మనోధైర్యంతో, ప్రశాంతంగా జీవించాలనే సందేశాన్ని ఈ నాటిక అందించింది.భక్తి భావాన్ని ప్రతిబింబించే శ్రీరామభక్త తులసీదాసు నాటికలో మహాభక్తుడు తులసీదాసు జీవన ప్రస్థానం, శ్రీరామునిపై ఆయనకున్న అపారమైన భక్తి, ఆధ్యాత్మిక ప్రయాణాన్ని కళాకారులు చక్కగా ఆవిష్కరించారు. రామచరిత మానస్ రచన, శ్రీరామ అనుగ్రహం పొందిన ఘట్టాలను భావోద్వేగభరితంగా ప్రదర్శించారు. ఈ నాటిక ప్రేక్షకుల్లో భక్తి భావాన్ని పెంపొందించింది.హాస్యంతో పాటు మంచి సందేశాన్ని అందించిన దొందూ దొందే నాటిక ప్రేక్షకులను నవ్వులతో అలరించింది. వివాహ సంబంధాల్లో నిజాయితీ, పరస్పర అవగాహన, సర్దుకుపోయే గుణం ఎంత ముఖ్యమో వినోదాత్మకంగా వివరించారు. కార్యక్రమాన్ని కార్యదర్శి కొత్తపల్లి మునిరత్నం, సంయుక్త కార్యదర్శులు మర్ధం గజేంద్ర, కొలత్తూరు భాస్కర్ రెడ్డి, కోశాధికారి డి. గోపాల్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యవర్గ సభ్యులు నాదమునిరెడ్డి, పి.వీరాచారి, బి.మల్లికార్జునయ్య, ఎం. కోదండపాణి తదితరులు ఏర్పాట్లలో పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఏపీ టెట్ పరీక్షలు

-మూడో రోజు 95.89 శాతం హాజరు..

-డీఈఓ కేవీఎన్ కుమార్

తిరుపతి విద్య, ఆగస్టు 7 ప్రభాతవార్త : ఏపీ టెట్-2026 పరీక్షలు తిరుపతి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్ తెలిపారు. పరీక్షల మూడో రోజు శుక్రవారం జిల్లాలో అభ్యర్థులకు కేటాయించిన పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా డీఈఓ కేవీఎన్ కుమార్ మాట్లాడుతూ మూడో రోజు పరీక్షలకు మొత్తం 974 మంది అభ్యర్థులకు అవకాశం కల్పించగా, 934 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని, 40 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. మొత్తం 95.89 శాతం హాజరు నమోదైనట్లు పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేశామని డీఈఓ తెలిపారు. అభ్యర్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఏపీ టెట్-2026 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహిస్తున్నామని డీఈఓ కేవీఎన్ కుమార్ తెలిపారు.

తిరుపతి డివిజన్

ఆగస్టు 27 నుంచి తరగతులు ప్రారంభం

తొట్టంబేడు , ఆగస్టు 7 ప్రభాతవార్త: విద్యాశాఖ చరిత్రలోమొదటి సారి శ్రీకాళహస్తిలోని విద్యా ప్రకాశానంద మహిళ డిగ్రీ కళాశాల రంగు రంగుల కరపత్రాలను తాము సాధించిన ప్రగతిని,అలాగే సాధించిన ఫలితాలను మల్టిపుల్ కలర్ కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ నేపధ్యంలో ఉన్నత విద్యలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందంజలో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశం సత్ఫలితాలకు అవకాశం అంటూ ప్రచారం చేసారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2026 27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ ఆగస్టు 5 నుంచి 11వ తేదీ వరకు అప్లికేషన్ల పరిశీలన, ఆగస్టు 15వ తేదీగ్రూపుల మార్పిడి, ఆగస్టు 27వ తేదీ నుంచితరగతులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థినులు నిర్ణీత తేదీల్లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు.

రైతులకు ఈక్రాప్, బీమాపై అవగాహన

తొట్టంబేడు, ఆగస్టు 7 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన "రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తొట్టంబేడు మండలం కాసరం గ్రామంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది ఈక్రాప్ నమోదు, పంట బీమా, ఇతర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు వివరించారు. పంట నష్టాలపై బీమా సౌకర్యాలు, ప్రభుత్వం అందిస్తున్న సాయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ చింతపట్ల భాస్కర్ నాయుడు, యూనిట్ కో కన్వీనర్ చెన్ను రాఘవులు యాదవ్, మాజీ జెడ్పిటిసి ధనమ్మ, బూత్ కన్వీనర్ బింగి సుబ్బు, నాయకులు బింగి వెంకటేష్, తుకారం తదితరులు పాల్గొన్నారు. కాసరం గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ పథకాలపై సమాచారం తెలుసుకున్నారు.

మైనార్టీల సంక్షేమం కూటమి ప్రభుత్వంకే సాధ్యం

- ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

పెద్దపంజాణి ఆగస్టు7 ప్రభాతవార్త: రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమం కూటమి ప్రభుత్వంకే సాధ్యమని ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పంజాణి సత్రంలో నూతనంగా నిర్మించిన నూరుల్ హుదా జామియా మసీదును ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం ప్రత్యేక నమాజు ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధి,ఉపాధి అవకాశాల కల్పనతో పాటు మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తగు ప్రాధాన్యత ఇస్తోందన్నారు.అన్నివర్గాల ప్రజలను సమానంగా చూస్తూ మత సామరస్యాన్ని కాపాడడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు, కులమతాల కతీతంగా ప్రతిఒక్కరూ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అనంతం కమిటీ సభ్యులు ఎమ్మెలను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మతపెద్దలు, నాయకులు ఖజాఫీర్, ముబారక్‌తాజ్, బావాజాన్, మాభాషా, నధీం,జిలాని తదితరలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలి

బాలాయపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త : త్వరలో జరగబోవు ఎంపీటీసీ, జడ్పిటిసి సర్పంచ్ ఎన్నికలపై బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు దిష్టి సాధించాలని ఆ పార్టీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల ఇన్చార్జి కె ఉమా తెలిపారు. మండలంలోని వెంగమాంబపురం గ్రామంలో బిజెపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పార్టీని బలోపేతం చేసేందుకు అందరూ కృషి చేయాలని చెప్పారు. బిజెపి క్రమ శిక్షణ కలిగిన పార్టీ అని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మరాజు ప్రశాంతి, నాయకులు నీలకంఠం, దామ గురు ప్రసాద్, సుధాకర్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆడికృతిక మహోత్సవాలు

బాలాయపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త : మండలంలోని సుబ్రహ్మణ్యం గ్రామంలో వెలసివున్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో ఆడికృత్తిక సందర్భంగా స్వామివారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళా భక్తులు దీపాలు వెలిగించారు. స్వామి అమ్మవార్లను దర్శించుకొని, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. చుట్టుపక్కల గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు విచ్చేసి శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. స్వామి అమ్మవార్లకు అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. పరిమళ పుష్పాలతో ఆలయాన్ని, దేవత మూర్తులను అలంకరించారు. దీప కాంతులతో ఆలయం దేదీప్యమానంగా వెలుగొందింది. ఆడికృత్తిక సందర్భంగా స్వామి అమ్మవార్ల కళ్యాణం జరిగింది. ప్రత్యేక పందిరిలో దేవత మూర్తులను కొలువుదీర్చి శాస్త్రోక్తంగా వేద పండితులు కళ్యాణం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు.

ముగిసిన తల్లిపాల వారోత్సవాలు.

వెంకటగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త: ఎన్టీఆర్ కాలనీ-2 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల చివరి రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, అంగన్‌వాడీ లబ్ధిదారులు, అంగన్‌వాడీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ షమ్మద్ బేగం, వైద్యురాలు డాక్టర్ రేష్మా, సైంటిస్ట్ విజయశ్రీ, టాటా ట్రస్ట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ అక్రమాలపై మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి

- వైసీపీ నియోజకవర్గ పరిశీలకులు కోడూరు కల్పలత రెడ్డి

వెంకటగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త: డీఎస్సీలో జరిగిన అక్రమాలపై బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని వైసిపి వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకురాలు కోడూరు కల్పలత రెడ్డి డిమాండ్ చేశారు. వెంకటగిరి పట్టణం మండల పరిషత్ కార్యాలయం కోళ్లలో రెండవ రోజు డీఎస్సీ అక్రమాలపై సిబిఐ చేత విచారణ జరిపించాలని, మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని రిలే నిరాహార దీక్షలు వైసిపి నాయకులు చేపట్టారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయని స్పష్టంగా ఆధారాలు చూపిస్తున్నా మంత్రి తన పదవికి ఎందుకు రాజీనామా చేయడం లేదని ఆమె ప్రశ్నించారు. కేంద్రంలో నీట్ పరీక్ష పత్రాలు లీక్ అయినందువల్ల కేంద్ర మంత్రి తన పదవి రాజీనామా చేశారని తెలిపారు. అదే బాటలో మంత్రి లోకేష్ కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, డక్కిలి వెంకటగిరి మండల పార్టీ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు, నాయకులు సిపిఎల్ నరసింహారావు, అల్లం సాయి, రాజారెడ్డి, సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేనేత జాతీయ పురస్కారాన్ని..

రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న నక్క వెంకటేశ్వరరావు

వెంకటగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త: పట్టణానికి చెందిన నక్క వెంకటేశ్వరరావు చేనేత జాతీయ పురస్కారాన్ని భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. ఏడవ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. చేనేత మార్కెటింగ్ విభాగంలో ఆయనకు ఈ అవార్డు లభించింది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్లో అవార్డును నక్క వెంకటేశ్వరరావు ప్రదానం చేశారు. చేనేతకు 2009లో జీఐ గుర్తింపు తెచ్చేందుకు ఆయన కృషి చేశారు. నక్క వెంకటేశ్వరరావు ఎన్జీఓ వారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధిగా సేవలందించారు. రాష్ట్రపతి అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఫోటో

ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి : ఏడిఏ పి అనసూయ

వెంకటగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త: వర్షాభావం కారణంగా రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు పి అనసూయ తెలిపారు. మండలంలో నంద ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో రైతన్న మీకోసం ఎల్నినో ప్రభావ నివారణ కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంను సహాయ వ్యవసాయ సంచాలకులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. రైతులు ఎల్ నినో ఎదుర్కోవాలని సూచించారు. ఆరుతడి పంటలు పై రైతులకు దృష్టి సారించాలని చెప్పారు. ఇందులో భాగంగా యాతలూరు, ఉప్పరపల్లి లో ఉన్న రైతు సేవా కేంద్రాల నందు మండల వ్యవసాయ అధికారి పి సుజాత రైతులకు వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ప్రణాళిక, సమగ్ర సస్యరక్షణ, సాంకేతిక మార్గదర్శకం, ఎల్నినో ప్రభావాన్ని తగ్గించే ఆదాయ భద్రతను కాపాడటం గురించి రైతులకు వివరించారు. ఆరుతడి పంటలు, మిశ్రమ పంటలు అంతర పంటలు గురించి సహాయ వ్యవసాయ సంచాలకులు రైతులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నంద ఘన జీవామృతం, ద్రవ జీవామృతం మరియు పెల్లెటైజేషన్ గురించి జిల్లా నుండి వచ్చిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గీతా రాణి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గురుబ్రహ్మ, శ్రీప్రియ, నీటి సంఘం అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, శేషాద్రి నాయుడు, రైతులు పాల్గొన్నారు.

ఏకాగ్రత్తతో కూడిన ఆరాధన అవసరం : రేహాన్

శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త: ఏకాగ్రతతో కూడిన ఆరాధనంతో మనం అల్లాహ్‌కు దగ్గరౌతామని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం ప్రత్యేక పూజల అనంతరం జామియామస్జిద్ ముసల్లిలకు దిశ దెశ నిర్దేశం చేస్తూ నేడు మనం చూపుడు ముస్లింలుగా మారామన్నారు. జనం చూసి తాము ముస్లింలు అనుకోవాలని ప్రార్థనలు చేస్తున్నామన్నారు. ఈ వాతావరణం మారాలని, నాడు మన ప్రవక్తలు అల్లాహ్ ను మెప్పించుటకు అల్లాహ్ దయను పొందుటకు ఏకాగ్రతతో ప్రార్థనలు జరిపే వారన్నారు. నేడు మన పరిస్థితి శరీరం మసీదులో, నమాజులో కానీ మనస్సు ఎక్కడో ఉంటుందన్నారు. అయితే మనం అల్లాహ్‌తో సంబంధం కలుపుకోవాలంటే మన ప్రవక్త నామజపం చేయాలన్నారు. నమాజుతో మనం ఎన్నో సాదించవచ్చునన్నారు.ఆరోగ్య పరంగా మనకు ఎంతో మేలు చేస్తుందన్నారు.

మీ క్షేమాన్ని తెలుసుకోవటానికే వచ్చా

-పుల్లారెడ్డి కండ్రిగలో ఉత్సాహంగా సాగిన కార్యక్రమం

శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త: ఇప్పుడు ఎన్నిల్లేదు.హామీలు ఇవ్వటానికి రాలేదు. రెండు సంవత్సరాల క్రితం మీ ఇళ్ళ వద్దకు వచ్చి ఓట్లు అడిగాము. మీరు నా మీద నమ్మకంతో మా నాన్న సేవలను గుర్తించి ఆయన కన్నా మిన్నగా సేవలందిస్తామని నమ్మి ఓట్లు వేసారు. రెండేళ్ళగా నేను ఏమి చేసానో మీరు ఏమి కోరుకుంటున్నారో తెలుసుకోవటానికి వచ్చానని శుక్రవారం శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్నానన్నారు. మీరు ఏమి కోరుకుంటున్నారో తెలుసుకోవటానికి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళుతున్నా మన్నారు. శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డికండ్రిగ గ్రామంలో మీ ఇంటికీ మీ సుధీరన్న కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.రూ.5.62 కోట్ల లబ్ధి గత 2 ఏళ్లలో ఒక్క పుల్లారెడ్డి కండ్రిగ పంచాయతీకే రూ. 5.62 కోట్లకు పైగా నిధులు వెచ్చించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం, రోడ్ల నిర్మాణం ద్వారా గ్రామానికి మేలు చేకూర్తుంది అన్నారు.ఎస్టీ కాలనీ, హరిజనవాడ, అరుంధతీవాడల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, బోర్లు, మోటార్ల కోసం మరో రూ.1.41 కోట్ల విలువైన పనులకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

ఉద్యాన పంటల సాగుతో అధిక ఆదాయం పొందవచ్చు

-ముచ్చివోలు గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం

శ్రీకాళహస్తి, ఆగస్టురూరల్ 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో నేడు ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి (డి హెచ్ ఓ) జయ భరత్‌రెడ్డి, మండల ఉద్యానవనశాఖ అధికారి (హెచ్ ఓ) పుష్పలత తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి జయ భరత్ రెడ్డి మాట్లాడుతూ వరి సాగుతో పోలిస్తే ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పంటల వైవిధ్యీకరణ, ఉద్యాన పంటల సాగు ప్రయోజనాలు, ఆయిల్‌పామ్ సాగు ద్వారా కలిగే ప్రయోజనాలు, ఎల్‌నినో ప్రభావం వల్ల పంటలకు కలిగే నష్టాలను నివారించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై రైతులకు వివరించారు. హెచ్ ఓ పుష్పలత మాట్లాడుతూ ఉద్యానశాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలు, రైతులకు అందుబాటులో ఉన్న రాయితీలు, శ్రీకాళహస్తి ఉద్యాన క్షేత్రంలో అందుబాటులో ఉన్న నాటుసామగ్రి మరియు మొక్కల వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ విజయలక్ష్మి, జడ్పీఎన్ఎఫ్ (ఎఫ్ టి యం) ప్రసాద్, గోద్రెజ్ కంపెనీ మేనేజర్ కేశవ నారాయణ, గ్రామంలో రైతులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి!

తొట్టంబేడు,ఆగస్టు 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఆర్టీసి బస్టాండులోని పిచ్చాటూరు బస్‌స్టాప్ వద్ద శుక్రవారం సుమారు 60 సంవత్సరాల వయస్సు కల్గిన వృద్ధుని శవాన్ని గుర్తించినట్లు 2 టౌన్ సిఐ నాగరాజు తెలిపారు.ఆ వృద్ధుడు ఆనారోగ్యంతో అక్కడ పడుకొని చివరి శ్వాస వదలినట్లు తెలుస్తుందని సిఐ తెలిపారు.ఇతనిని ఎవరైనా గుర్తిస్తేటూటౌన్ సిఐకు సంప్రదించాలని సిఐ తెలిపారు. మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు వివరించారు.

ఉద్యోగ, కార్మిక సమస్యలపై చర్చ

శ్రీకాళహస్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త: ఉద్యోగ, కార్మిక వర్గాల సమస్యలపై ఐఎఫ్టియు రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం శ్రీకాళహస్తిలోని ఐఎఫ్టియు కార్యాలయంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9, 10, 11 తేదీల్లో శ్రీకాళహస్తిలోని మహేష్ కళ్యాణ మండపంలో ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి సదస్సు ఈ సమావేశాల్లో భాగంగా ఉద్యోగ, కార్మిక వర్గాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ప్రభావం కర్తవ్యం అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షురాలు జి. భారతి, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. జాకీర్‌పాల్గొన్నారు.

భక్తుల సేవలో స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త : శ్రీ కుమారస్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో.భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు భక్తులకు విశేష సేవలందించారు. విజ్ఞానగిరిపై వెలసిన శ్రీ కుమారస్వామి ఆలయానికి అనుబంధంగా జరిగిన ఈ ఉత్సవాల్లో 100 మంది స్కౌట్స్, గైడ్స్, రోవర్లు రెండు రోజులుగా సేవల్లో నిమగ్నమయ్యారు. స్వామి వారి దర్శనానికి భారీగా వచ్చిన భక్తులకు క్యూలైన్లను క్రమబద్ధీకరించడం,తాగునీరు అందించడం,దర్శన ఏర్పాట్లలో సహకారం వంటి సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. జిల్లా కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు పర్యవేక్షణలో స్కౌట్ మాస్టర్లు ఎస్.కె. అజారుద్దీన్, మణికంఠ, విద్యాసాగర్, మహేంద్ర గైడ్ కెప్టెన్లు సరిత, పద్మావతి సేవలను సమన్వయం చేశారు.

నిరాహార దీక్షకు ఏఐఎస్ఎఫ్ సంఘీభావం

శ్రీకాళహస్తి, ఆగస్టు 7 తర్వాత వార్తలు: పట్టణ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరుగుతున్న జెన్ జెడ్ రిలే నిరాహార దీక్షకు ఏఐఎస్ఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు మాట్లాడుతూ, విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీలో పేపర్ లీకేజీ, మెరిట్ జాబితా మార్పులపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. లక్షలాది మంది అభ్యర్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. తప్పు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తప్పు జరగకపోతే పారదర్శకంగా వివరణ ఇవ్వాలని సూచించారు. శివ, అభి, భరత్ సంతోష్ తేజ, లహరి, కవిత, హేమలత తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం నిధులు విడుదల..

-సొంత మగ్గం ఉన్న ప్రతి కుటుంబానికి ఏటా ఆర్థిక సాయం

శ్రీకాళహస్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త : చేనేత కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నేతన్నల సేవలో పథకాన్ని అమలు చేసింది. సొంతంగా మగ్గం కలిగి అర్హత పొందిన ప్రతి చేనేత కుటుంబానికి సంవత్సరానికి రూ. 25,000ఆర్థిక సాయం అందించే నిధులను శుక్రవారం విడుదల చేశారని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, సొంత మగ్గం ఉండి అర్హత సాధించిన ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రూ. 25,000 అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను అని అన్నారు. చేనేత కార్మికుల కష్టాలను గుర్తించి ఇచ్చిన మాట ప్రకారం ఆర్థిక సాయం అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల తరఫున చేనేత సోదర సోదరీమణుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.చేనేత రంగాన్ని బలోపేతం చేయడానికి, నేతన్నల సంక్షేమానికి, శ్రీకాళహస్తి సమగ్ర అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఆనందగిరి స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ

పాకాల, ఆగస్టు 7 ప్రభాతవార్త: పాకాల మండలం ఊట్లవారిపల్లి సమీపంలోని ప్రసిద్ధ ఆనందగిరి క్షేత్రంలో ఆడికృత్తిక మహోత్సవం కన్నులపండువగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి తుడా మాజీ చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలు సమర్పించారు. శుక్రవారం ఉదయం తన తల్లి చెవిరెడ్డి లక్ష్మీ, సోదరుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలతో కలిసి తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆనందగిరి క్షేత్రానికి తీసుకెళ్లారు. ఆలయానికి చేరుకున్న చెవిరెడ్డి కుటుంబానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మోహిత్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కు ఆడికృత్తిక శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏటా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం తమ కుటుంబ ఆనవాయితీ అని పేర్కొన్నారు.వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వరకట్న వేధింపుల కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు

భాకరాపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త: ప్రభాతవార్త :వరకట్న వేధింపుల కేసులో నిందితుడికి చిత్తూరు జూనియర్ అదనపు జిల్లా జడ్జి కోర్టు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పు ఇచ్చింది. భాకరాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని రంగన్నగారిగడ్డకు చెందిన రంబే రాము, రామ్‌కుమార్ (35) తన భార్య ఆర్. ఈశ్వరిని మద్యం సేవించి వచ్చి వేధించడం, దూషించడం, కొట్టడం, ఇంటి నుంచి బయటకు పంపడం వంటి చర్యలకు పాల్పడినట్లు ఆమె తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. 2018 జనవరి 11న వేధింపులు తాళలేక ఈశ్వరి విషపదార్థం సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అప్పటి ఏఎస్సై రాజారెడ్డి కేసు దర్యాప్తు చేయగా, అనంతరం ఇన్‌స్పెక్టర్లు ఎం. మహేశ్వర్, కె.ఎన్. మూర్తి దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధించింది. కేసు దర్యాప్తు, కోర్టు విధుల్లో కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అభినందించారు. మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు కీలకం

పులిచెర్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త: పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పులిచెర్ల మండలంలో మంగళంపేట టు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు మొదట నాలుగు రోజులు ఇచ్చే మురుపాలే కీలకమని పులిచెర్ల మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ లు అన్నారు శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు భాగంగా మంగళంపేట2 అంగన్వాడి కేంద్రంలో తల్లులకు గర్భవతులకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి కానుపు అయిన వెంటనే శిశువుకు ముర్రు పాలుపట్టించాలన్నారు. ముర్రు పాలు తాగితే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అవి ఎక్కువ సార్లు బిడ్డకు తాపించాలన్నారు. అలాగే బిడ్డ ఎదుగుదల కూడా బాగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్‌లు విజయలక్ష్మి, సుహాసిని, అంగన్వాడి కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భోదామృతగిరి దేవస్థానంకు విరాళం

పులిచెర్ల, ఆగస్టు 7 ప్రభాతవార్త: శ్రీ భోదామృతగిరి దేవస్థానంలో శుక్రవారం ఆడికృతి సందర్భంగా ఏర్పాటు చేయు భోజనాలకు, పూజ కార్యక్రమంకు పోశంవారిపల్లికి చెందిన జయ చంద్రరెడ్డి 909 రూపాయలు విరాళం అందించారు. వారికి, వారి కుటుంబానికి ఆ దేవుడి ఆశీస్సులు కలగాలని కోరారు.

మామండూరు వద్ద రోడ్డు ప్రమాదం...

యాచకుడు మృతి!

రేణిగుంట ఆగస్టు 7 ప్రభాతవార్త: రేణిగుంట మండలం మాముండూరు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యాచకుడు మృతి చెందాడు. మామండూరు గ్రామం సమీపంలో రేణిగుంట కోడూరు జాతీయ రహదారిపై ఒక గుర్తు తెలియని వ్యక్తి గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందటం అక్కడికి చేరుకున్న అర్బన్ పోలీసులు మృతదేహాన్ని రోడ్డుపై నుండి తొలగించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. మృతుడు మతిస్థిమితం లేని యాచకుడిగా పోలీసులు భావిస్తున్నారు. మృతుని వయస్సు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంటుందన్నారు. చనిపోయిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు.

రేపు తిరుపతిలో బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం

తిరుపతి, ఆగస్టు 7 ప్రభాతవార్త : ఈ నెల 9వ తేదీన తిరుపతి పట్టణంలో లీలామహల్ వద్ద డిఎల్ఆర్ గ్రాండ్ సమావేశ మందిరంలో బ్రాహ్మణ ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర బ్రాహ్మణ సంఘం నాయకులు వేదం హరిప్రసాద్, కొత్తపల్లి విజయ్‌కుమార్, కె.బాలాజీ శర్మ, ఒరుగంటి అనీల్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ జరిగే సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, ప్లానింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ మల్లాది విష్ణు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పాల్గొంటున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, వాటిపై చేపట్టాల్సిన న్యాయ పోరాటాల కార్యాచరణ, ఆర్థిక, రాజకీయాల్లో బ్రాహ్మణుల పురోగతి చెందడానికి తీసుకోవాల్సిన చర్యలు, బ్రాహ్మణ ఐక్యత వంటి అంశాలపై కూలంకషంగా చర్చించనున్నట్టు తెలిపారు. అంతే కాకుండా బ్రాహ్మణ వ్యవస్థకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు, న్యాయవాదులు, ఇతర రంగాల ప్రముఖులు సమావేశంలో పాల్గొంటున్నారని అందువల్ల బ్రాహ్మణ సోదరులంతా పెద్ద సంఖ్యలలో తరలి వచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పరశురామేశ్వరాలయంలో ఆడికృత్తిక సంబరాలు



ఏర్పేడు,ఆగస్టు 7 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశురామేశ్వరాలయం ఆలయాల సముదాయం ఇక్కడ వినాయకుడు, సుబ్రమణ్యం స్వామి, దక్షిణామూర్తి ఇలా అందరు దేవుళ్ళు వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈనేపథ్యంలో శుక్రవారం ఆడికృత్తిక సందర్భంగా ఆలయంలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయానికి భక్తులు కావళ్ళుతో హారోం హర అంటూ కదలి వచ్చారు. ఆడికృత్తికకు భక్తులు వస్తారనే అంచనాలతో ఆలయ చైర్మెన్‌బత్తలగిరినాయుడు,అలాగే ఆలయ ఇఓ మునిశేఖర్ వారి సిబ్బంది ముందు గా ప్రణాళికలు రూపొందించారు. వచ్చిన భక్తులు ఇబ్బందులు పడకుండా చక్కటి క్యూలైన్లను ఏర్పాటు చేసారు.తలనీలాలు సమంర్పించుకొనుటకు ఘట్టాలను ఏర్పాటు చేసారు. ఇక వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా భోజన వసతి కల్పించారు. వచ్చిన భక్తులు హారోం హర అంటూ నినాధాలు చేస్తూ పునీతం చేసారు. ఆడికృత్తిక సందర్భంగా షణ్ముఖుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. ఇట్టే ఆకట్టుకునే అలంకారాలు జరిపారు.

భక్తుల సుదర్శనమే లక్ష్యంగా ఆడికృత్తిక



శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో జరిగే ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు సుదర్శనం సత్వర దర్శనం కల్పించాలని తాను అధికారులను సూచిస్తున్నామని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆడికృత్తిక సందర్భంగా ఆయన తన సహచరులతో కలసి కాలినడకన కుమారస్వామి కొండపైకి వెళ్ళారు. హారోం హర అంటూ స్తుతిస్తూ ఆయన మెట్ల దారిన సుబ్బరాయుడును దర్శించుకున్నారు. ఆయనకు స్వామి గర్భగుడి వద్ద ఆలయ చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్,ఇఓ బికె వెంకటేశులు, కుమారస్వామి కొండ కమిటి చైర్మెన్ నెమళ్ళూరు బుజ్జి సభ్యుడు బాలు డిల్లిబాబు,సతీస్, సుమతిలో స్వాగతం పలికారు. ఇక దర్శన వేళలు, భక్తుల పట్ల అధికారులు, సిబ్బంది తీరును కూడా వాకబు చేసారు.కాగా ఇక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. కాగా ఉత్సవాల సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బంది తీరును ఆయన అభినందించారు.ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల సేవలను ఎంఎల్ఏ కొనియాడారు. ఆయనతో పాటు కన్నలి ప్రతాప్‌రెడ్డి, వాకచర్ల గుర్రప్పశెట్టి, ఢిల్లిబాబు, తాటిపర్తి రవీంద్రనాథ్‌రెడ్డి బీమాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

CTR 3:8 CTR 3.qxd 8/7/2026 11:07 PM Page 1

ఎల్‌నినో ప్రభావంను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రణాళిక

– జిల్లా వ్యవసాయ అధికారి మురళీ

యాదమరి, ఆగస్టు 7 ప్రభాతవార్త: క్షేత్ర స్థాయిలో ఎల్‌నినో ప్రభావంను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో విధులు నిర్వర్తించి రైతులకు సకాలంలో సేవలు అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీ అన్నారు. యాదమరి మండలం జంగాలపల్లి రైతు సేవా కేంద్రంలో శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం ఎల్‌నినో ప్రభావ నివారణ కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ జెడి మురళీ, పశుసంవర్ధకశాఖ జెడి ఉమా మహేశ్వరీ, ఎపిఎంఐపి పిడి రమణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ జెడి మురళీ ఎల్‌నినో ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికను రైతులకు వివరించారు. ఆర్ఎస్‌కె స్థాయి బహుళ శాఖల కమిటీలు ప్రతి వ్యవసాయ భూమిని ప్రత్యక్షంగా సందర్శించి ప్రతి రైతుతో మాట్లాడి క్షేత్ర స్థాయి పరిస్థితులను అంచనా వేయాలన్నారు. ఆపై రైతులకు అవసరమైన సాంకేతిక సహాయంను అందించి ఎల్‌నినో ప్రభావం పంటల సాగుపై తక్కువ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే క్షేత్ర స్థాయి సందర్శనల్లో రైతుల వారీగా సర్వే నెంబర్ వారీగా ఈ-క్రాప్, ఎపిఐఎంఎస్ పోర్టళ్ళలో నమోదు చేసి పంటల ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రైతులకు క్షేత్ర స్థాయి పరిస్థితులకు అనుగుణంగా తగిన సాంకేతిక సలహాలు, సూచనలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిసిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శివశంకర్, వ్యవసాయ శాఖ ఎడి ఉమ, మండల పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ మునిచంద్ర, మండల వ్యవసాయఅధికారిసిహెచ్ దీప, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఆర్ఎస్‌కె స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రైల్వే కోడూరు పట్టణంలో...

రైల్వే కోడూరు అర్బన్, ఆగస్టు 7 ప్రభాతవార్త: రైల్వే కోడూరు సీఐ శ్రీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు టౌన్‌లో గంజాయి వినియోగంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్వేల్ రోడ్‌లోని హాస్పిటల్ సమీపంలో గంజాయి టెస్ట్ కిట్లను ఉపయోగించి మొత్తం 210 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అలాగే, గంజాయి వినియోగం, విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు పోలీసు సమాచారదారుల వ్యవస్థను మరింత బలోపేతం చేసి, గంజాయి సరఫరా చేసే వ్యక్తులు, విక్రయదారులు మరియు వినియోగదారుల కదలికలపై నిఘా ఉంచుతున్నామని అధికారులు తెలిపారు. ప్రజలు గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు. అలాగ సమాచారం అందించిన వారి వివరాలు చాలా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అదేవిధంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ తరఫున నిరంతరం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, సరఫరాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

వైభవంగా ఆడికృతిక సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

పుల్లంపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త: పుల్లంపేట గ్రామంలోని వెలసివున్న శ్రీ పర్వత వర్ధనీ దేవి సమేత శ్రీశాంతి లింగేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం ఆడికృతిక సందర్భంగా ఉదయం వల్లిదేవి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి వారికి పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు వేదమంత్రాలు నడుమ శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలను పురోహితులు చాపాటి నాగరాజు, సత్య నారాయణ, యశ్వంత్‌లు పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరైనారు అనంతరం స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా వేద పండితులు వేదమంత్రాలు నడుమ ఘనంగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు అనంతరం కళ్యాణానికి హాజరైన భక్తులందరికీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నూకల సుబ్రహ్మణ్యం మాడ కుమారస్వామి, బండారు సురేష్ బాబు,సోము బాలాజీ నాగభూషణం బాబు, చింత గింజల ద్వారకా గోపీనాథ్, దిగదారి చంగల్ రాయుడు, మురళి కుమార్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

-టిడిపి యువ నాయకులు సాయివికాస్‌రెడ్డి

ఓబులవారిపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే రాష్ట్రం అంచెలంచెలుగా అభివృద్ధి జరిగిందని. రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి తనయుడు టిడిపి యువ నాయకులు ముక్కాసాయి వికాస్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఓబులవారిపల్లి మండలంలోని బోటిమీదపల్లి కాకర్లవారిపల్లి దయతెర పంచాయతీలలో సంక్షేమం మన ప్రభుత్వ ధ్యేయం అనే కార్యక్రమంపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కల్పించి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా మేమున్నామంటూ ఎటువంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకొస్తే వాటికి పరిష్కారం మార్గాలు చూపుతామన్నారు. అనంతరం అన్ని గ్రామపంచాయతీలలోనూ టిడిపి యువ నాయకుడు సాయివికాస్‌రెడ్డికి పూలమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

నాగేంద్రని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రైల్వే కోడూరు అర్బన్, ఆగస్టు 7 ప్రభాతవార్త: ఇటీవలే శస్త్ర చికిత్స చేసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్రని ఈరోజు సాయంత్రం పట్టణంలోని అంకమ్మ నగర్ నందు వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించిన వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివారెడ్డి, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు భరత్‌కుమార్ రెడ్డి, కొరముట్ల కిషోర్ రెడ్డి, ఎంపీటీసీలు అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రచార అవగాహన కార్యక్రమం

పెనగలూరు,ఆగస్టు 7 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలో నేడు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎల్‌నినో అవగాహన ప్రచార కార్యక్రమం జరపడం జరిగింది ఖరీఫ్ సీజన్లో ఎల్నినో ప్రభావం వాతావరణ పరిస్థితులలో పంట దిగుబడి తగ్గకుండా రక్షించుకోవడానికి మరియు ప్రత్యామ్నాయ పంటలు సాగు పై ఓబిలి రైతు సేవ కేంద్ర పరిధి లోని నారాయణ నెల్లూరు గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఎల్నినో అవగాహన ప్రచార కార్యక్రమం ప్రతి రైతు సేవ కేంద్ర పరిధి లో నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక మరియు అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, ఎల్నినో ప్రభావం మరియు పంటల సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామాల వారీగా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. పశువులకు పశుగ్రాసం లభ్యమయ్యేందుకు వరి సజ్జ పచ్చిన ప్రతి రైతు పంట బీమా సి. సి.సి సెంటర్లలో ఎన్రోల్మెంట్ చేసుకోవాలని ఈ నెల 15 వ తేదీ వరకు గడువు ఉందని రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని, శాస్త్రీయ మరియు ప్రకృతి సేద్య పద్ధతులు పాటిస్తూ పంట దిగుబడులను కాపాడుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పవన్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయ అధికారి శ్రీరామ్ నాయక్, పశుసంవర్ధక అధికారి హరి కుమార్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

రెండవ రోజు కొనసాగిన...

వైఎస్ఆర్సీపి రిలే నిరాహార దీక్షలు

రైల్వే కోడూరు అర్బన్, ఆగస్టు 7 ప్రభాతవార్త: మెగా డీఎస్సీలో జరిగిన అక్రమాలకు నిరసనగా సిబిఐ ఎంక్వయిరీ చేయాలని, సంబంధిత విద్యా శాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రిలే నిరాహార దీక్ష చేశారు. నేడు రెండవ రోజు సందర్భముగా చిట్వేల్ మండల కన్వీనర్ వెంపు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు కార్యకర్తలు యువకులు విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వారికి జ్యూస్ అందజేసి దీక్ష విరమింప చేయించిన వైఎస్ఆర్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో చిట్వేల్ మాజీ సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి,పుల్లంపేట మండల కన్వీనర్ ముస్తాక్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, జడ్పిటిసి రత్నమ్మ, పుల్లంపేట జడ్పిటిసి రామ్మోహన్, జిల్లా కోఆప్షన్ మెంబర్ అన్వర్ భాష, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్,ఎస్సీ సెల్ స్టేట్ ప్రధాన కార్యదర్శి లింగం లక్ష్మీకర్, స్టేట్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి లింగం వాణి, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు నారాయణమ్మ,చిట్వేల్ పట్టణ అధ్యక్షుడు హజరత్ రెడ్డి, చిట్వేల్ మండలం వైఎస్ఆర్సీపి నాయకులు యువకులు విద్యార్థులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

బొజ్జవారిపల్లిలో ఎల్నినోపై శాస్త్రవేత్తలు అవగాహన

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త: రైల్వే కోడూరు మండలంలోని బొజ్జవారిపల్లి గ్రామంలో శుక్రవారం ఎల్నినో పరిస్థితులపై రైతులకు శాస్త్రవేత్తలచే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని కల్పించేందుకు కోడూరు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోడూరు వ్యవసాయ అధికారి పండుగోల సందీప్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు మురళీకృష్ణ, డాక్టర్ ప్రసాద్, నాగవాణి, శ్రీకళ, లావణ్య వర్షా బావ పరిస్థితుల్లో రైతుల తీసుకోవాల్సిన జాగ్రత్తలు పంట యాజమాన్య పద్ధతులు, నీటి పొదుపు చర్యలు, సమతుల్య ఎరువుల వినియోగం, ప్రత్యామ్నాయ పోషక నిర్వహణ, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత సాగు పద్ధతులపై అక్కడ రైతులకు శాస్త్రవేత్తలు సూచించారు. అంతేకాకుండా ఏపీసీఎన్ఎఫ్ కార్యక్రమంలో భాగంగా పిఎండి కిట్లు, వినియోగం, పచ్చిరొట్ట ఎరువుల సాగు, జీవామృతం, గణజీవామృతం వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడిఏ మనీ, వ్యవసాయ అధికారులు, రైతులు, వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొని ఎల్నినో అవగాహన పెంపొందించుకున్నారు.

సమస్యలకు పరిష్కార మార్గం ప్రజా దర్బార్

-టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త:: రైల్వే కోడూరు నియోజకవర్గంలో సమస్యలకు పరిష్కార మార్గాన్ని ప్రజా దర్బార్ గా ఏర్పాటుచేసి పరిష్కారం మార్గాన్ని చూపుతున్నామని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపనంద రెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలంలోని రాఘవ రాజాపురం లోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఐదు మండలాల ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీగా ప్రజా సమస్యలు వెలువెత్తయని వాటిని పరిష్కరించేందుకు వేగవంతంగా చర్యలు చేపడుతు న్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్నో సమస్యలతో పరిష్కార మార్గాన్ని ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలోని ప్రజా సమస్యలు, భూమి విషయాలు మరియు మోలిక వసతుల విషయాలపై ఫిర్యాదులు వస్తున్నాయని నిరుపేదలకు పెన్షన్లు కూడా చాలా ఎక్కువమంది ఆశిస్తున్నారని వారందరికీ పెన్షన్ అందజేసినందుకు అధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చామని అన్నారు. ప్రతి సమస్యకు ఈ ప్రజా దర్బార్ ద్వారా పరిష్కారాలు చూపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి చిట్వేలి,పెనగలూరు, పుల్లంపేట,ఓబులవారిపల్లి గ్రామీణ ప్రాంతాలకు చెందిన అర్జీదారులతో పాటు ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఎర్రగుండ్ల జయప్రకాష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగరాజు రవి కుమార్ రాజు, బీసీ సంఘం నాయకులు కమతం నాగరాజు,ఓబులవారిపల్లి మాజీ ఎంపీపీ గంగరాజు వెంకటేశ్వరరాజు, శేఖర్ రాజు, తిరుపతి శేఖర్, శివారెడ్డి, ఆకేపాటి సుకుమార్‌రెడ్డి, మనీ, తిప్పన రాజశేఖర్, పసుపులేటి జయచంద్ర తో పాటు పలువురు కూటమికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ఇబ్బందులపై విస్తృత ప్రచారం

చిట్వేలి ఆగస్టు 7 ప్రభాతవార్త: ఎల్ నినో ప్రభావం దృష్ట్యా ఆరుతడి మిశ్రమ పంటలను మాత్రమే సాగు చేయాలని తెలుపుతూ వ్యవసాయ అధికారులు పెద్ద ఎత్తున రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. చిట్వేలి గ్రామ పరిధిలోని మిట్టపల్లి, కేకే వడ్డేపల్లి తదితర గ్రామాలలో సాగులో ఉన్న కొన్ని రకాల పంటలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. మిశ్రమ పంటలైన చిరుధాన్యాలు, అపరాలు, నూనె గింజలు వంటి పంటలను సాగు చేయాలన్నారు. పిఎండిఎస్ కిట్స్, జీవన ఎరువులను ఎక్కువ మోతాదులు వాడాలని రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. నీటి ఇబ్బంది తలెత్తిన చోట పొటాషియం నైట్రేట్ లేదా 191919 లను 10 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచకారి చేసుకోవాలని సూచించారు. రైల్వే కోడూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ మని మాట్లాడుతూ ఈ సీజన్ ముగిసే వరకు ఎల్ నినో ఇబ్బందుల్లో ఉన్న గ్రామాలలో సిబ్బంది రైతులకు సూచనలు ఇస్తారని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మురళీకృష్ణ, నాగవేణి, లావణ్య, డాక్టర్ శ్రీకళ, మండల వ్యవసాయ అధికారి సుధాకర్, మండల ఉద్యాన శాఖధికారి లోకేష్, ఆర్‌బికె సిబ్బంది, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం

నారాయణవనం, ఆగస్టు 7 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీ అక్కసానిగుంట సమీపంలో తహశీల్దారు కార్యాలయం కొత్తగా నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టక్ గోవిందరావుకి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. నారాయణవనం పర్యటనకు వచ్చిన జెసికి సచివాయం భవనంలో వున్న తహశీల్దారు కార్యాలయాన్ని చూపించారు. ఇప్పటికే ఇంచార్జీ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు కలెక్టర్‌కి కూడా వినతిపత్రం అందించామన్నారు. సొంత తహశీల్దారు కార్యాలయం భవనం లేకపోవడంతో ఇబ్బందిగా వుందని గుర్తు చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించి జెసి తప్పక ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ స్వాధీనం

పుత్తూరురూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త: పుత్తూరు మండలం కేబీఆర్ పురం సరిహద్దు వద్ద వాహనాల తనిఖీల్లో ఇసుక అక్రమంగా తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకున్నట్లు పుత్తూరు పోలీసులు తెలిపారు. కోట మండలం స్వర్ణముఖి నది నుంచి ఎటువంటి చెల్లుబాటు అయ్యే రసీదులు లేకుండా ఇసుకను లోడ్ చేసి తమిళనాడు తరలిస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు. కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

శ్రీవిద్యా డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం

పుత్తూరురూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పుత్తూరు డీఎస్పీ పర్యవేక్షణలో పుత్తూరు శ్రీవిద్యా డిగ్రీ కళాశాలలో పుత్తూరు పోలీసుల ఆధ్వర్యంలో 200 మొక్కలు నాటే కార్యక్రమం పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం పుత్తూరు పట్టణంలోని శ్రీ విద్యా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపాల్ సహకారంతో పుత్తూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో 200 మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో పుత్తూరు పోలీసు ఇన్‌స్పెక్టర్ నెట్టి కంటయ్య, పుత్తూరు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, శ్రీ విద్యా డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఆడికృత్తిక మహోత్సవం

రేణిగుంట, ఆగస్టు 7 ప్రభాతవార్త:

రేణిగుంట మండలం గాజులమండ్యంలో కొలువుదీరిన శ్రీ బాలసుబ్రమణ్య స్వామి దేవస్థానంలో నిర్వహించిన ఆడికృత్తిక మహోత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా ముగిశాయి. మూడు రోజుల పాటు నిర్వహించిన మహోత్సవాల్లో పరిసర గ్రామాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకపోకలతో సందడిగా మారగా, ఎక్కడ చూసినా భక్తి వాతావరణం నెలకొంది. మహోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ స్వామివారికి శాస్త్రోక్తంగా విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. ఆలయ పూజారుల ఆధ్వర్యంలో అన్ని ధార్మిక కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించగా, ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. పూజల సందర్భంగా వేదమంత్రాల నడుమ భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. మహోత్సవాల ముగింపు సందర్భంగా స్వామివారి విభూది, తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడు స్వామివారి ఆశీస్సులు పొందేందుకు క్యూలైన్లలో వేచి దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా "హరోం హర" నామస్మరణతో మారుమోగి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. మూడు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆడికృత్తిక మహోత్సవాలు విజయవంతంగా ముగిసాయి.

జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్...

కిషోర్ మక్వానాకు జ్ఞాపిక

తిరుపతి జిల్లాలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమంపై సమీక్షించిన జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానాను అధికారులు సత్కరించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు శ్రీవారి జ్ఞాపిక బహుకరించారు.

తిరుపతి డివిజన్

భక్తిశ్రద్ధలతో ఆడికృత్తిక

చంద్రగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త: ఆడికృత్తిక పర్వ దిన పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక పుట్టాలమ్మ ఆలయంలో శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు శివకుమార్ ఆధ్వర్యంలో అర్చకులు శ్రీవల్లీదేవి, దేవసేన సమేత సుబ్రమణ్యా స్వామి వారి ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వ హించారు. తదుపరి వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, ఆభరణాలతో దేవేరులతో స్వామివారిని విశేష అలంకరణ గావించారు. స్కంద పురాణం ప్రకారం కృత్తిక నక్షత్రం స్వామివారి జన్మనక్షత్రం. మానవ సమాజంలో జ్యోతిష్య శాస్త్రం మేరకు ఎవరికైనా కుజ దోషం, వివాహం, సంతాన సమస్యలు వున్నట్లయితే కృత్తిక నక్షత్రం రోజున సుబ్రమణ్యస్వామికి పూజలు చేసుకోవడం ద్వారా సత్ఫలితాలను పొందవచ్చని విశ్వాసం వున్నది. ఈ నేపథ్యంలో ప్రజలు ఉపవాస దీక్షలతో స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం స్వామివారు దేవేరులతో కలసి పట్టణ వీధులలో విహరిస్తూ భక్తులను ఆశీర్వదించారు.

యోగుల పర్వతంపై ఆడికృత్తిక మహోత్సవాలు

రామచంద్రాపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త: ఆడికృత్తిక పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం యోగుల పర్వతంపై ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామిజీ ఆధ్వర్యంలో ఆడికృత్తిక మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. పర్వతంపై వెలసియున్న జ్ఞానకుమారస్వామి వారికి వివిధ రకాల సుగంధభరిత పరిమళ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నూతన వస్త్రాలు ధరింపజేసి, పలుకరాల పుష్పాలతో అందంగా అలంకరించి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పర్వతంపైకి చేరుకున్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

సత్యవేడు, ఆగస్టు 7 ప్రభాతవార్త: సత్యవేడు పట్టణంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవాంగ అభ్యుదయ సేవా రాష్ట్ర కో-కన్వీనర్ జక్కుల శివానందం, రాష్ట్ర ప్రతినిధి బండారు మోహన్‌బాబు, యూత్ స్టేట్ కో-ఆర్డినేటర్ పడవల ఆదిశేషు ఆధ్వర్యంలో చేనేత పరిశ్రమకు సేవలు అందించిన సజ్జ మల్లికార్జున దంపతులను శుక్రవారం శాలువలతో సత్కరించి జ్ఞాపికలు అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా శివానందం మాట్లాడుతూ చేనేత పరిశ్రమ అభివృద్ధికి కార్మికులు, నైపుణ్య కళాకారులు అందిస్తున్న సేవలు అమూల్యమని పేర్కొన్నారు. సంప్రదాయ చేనేత కళను పరిరక్షించి భావితరాలకు అందించడంలో వారి పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహోదరులు స్థానిక ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొనఇ సన్మానితులను అభినందించారు.

శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటానికి నివాళి

వడమాలపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త: దేశభాషల్లో తెలుగు లెస్స అని కీర్తించిన శ్రీకృష్ణదేవరాయలు వారి 517 పట్టాభిషేకం దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం వడమాలపేట బలిజ సంఘం కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. పూల దండలు వేసి నివాళులర్పించారు. దక్షిణ భారతదేశం విజయనగర సామ్రాజవాధి, ఓటమి ఎరగని గొప్ప చక్రవర్తి, రాయలసీమను రతనాల సీమగా మార్చిన గొప్ప నాయకుడు, దేశభాషల్లో తెలుగు లెస్స అని కీర్తించిన మేధావి, బలిజ జాతికి ఆరాధ్యుడు అని సభ్యులు కొనియాడారు. సంఘం అధ్యక్షుడు పూల గణపతి రాయల్, సీనియర్ నాయకుడు గోపిరాయల్, దేపూరు ఉమాపతి, శివ రాయల్,దేపూరు కుమార్, పానుగంటి మురళి, చంద్రయ్య, డిల్లీ ప్రసాద్, రమణ, తోట మురళి, అంజయ్య, మునెమ్మ, రాజేంద్ర, ఉమాపతి, కోదండరామయ్య, రవి, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆండాల్ అమ్మవారి తిరువాడిపుర ఉత్సవం

నారాయణవనం, ఆగస్టు 7 ప్రభాతవార్త : ఆడినెలలో జరిగే ఆండాల్ అమ్మవారి తిరువాడిపుర ఉత్సవాలు శుక్రవారం మూడవ రోజు కూడా ఘనంగా జరిగింది. నారాయణవనం మేజర్ పంచాయతీలో వెలసిన టిటిడి ఆలయం పద్మావతీదే సమేత కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారిని తిరుచ్చివాహనంపై అధిరోహించి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ పుర వీధుల్లో ఊరేగించారు.

ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం

నారాయణవనం, ఆగస్టు 7 ప్రభాతవార్త : ద్రౌపతిదేవి సమేత ధర్మరాజులస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబందించి శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శాస్త్రోతకంగా ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఆలయాన్ని విద్యుత్‌దీపాలు, తోరణాలు, పచ్చనిమామిడి ఆకులతో అలంకరిం చారు. మేళాతాళాలు, మంగళవాయిద్యాలు, భాణసంచావేడుకల నడుమ ఘనంగా ధ్వజారోహణం జరిగింది. మధ్యాహ్నం తిరుపతికి చెందిన హరికథ గాణ ప్రవీణ భాగవతారిణి యం.పూర్ణ ఆధ్వర్యంలో మహాభారతం ప్రారంభించారు. ఈనెల 17వ తేది వరకు మహాభారతం చెప్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద ఆర్‌డి ఏకాంబరం, ఆలయ ధర్మకర్త ధర్మకర్త దేశప్పరెడ్డి, చొప్పా.మునిరాఘవులుశెట్టి, వి.ఆంజనేయులుశెట్టి అండ్ సన్స్, బి.చెంచయ్యశెట్టి అండ్ గుప్తా, వర్తక, వాణిజ్యసంఘ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా చేనేత కార్మిక దినోత్సం వేడుకలు

-కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్, సత్యవేడు ఎమ్మెల్యే

నారాయణవనం, ఆగస్టు 7 ప్రభాత వార్త : శుక్రవా రం జాతీయ చేనేత కార్మిక దినోత్సవ వేడుకలను నారాయణవనంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాయింట్ కలెక్టర్ గోవిందరావు, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జడ్పీటీసీ కోనేటి సుమన్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహం నుంచి తాతా సొరకాయులస్వామి కల్యాణ మండలం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత మరియు జౌళిశాఖ అధికారులు, చేనేత కార్మికులు బాణ సంచాకాల్చుతూ ఘన స్వాగతం పలికారు. చేనేత కార్మికులు దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ నానాటికి గుర్తింపును కోల్పోతున్న చేనేత రంగాన్ని అన్ని విధాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు గుర్తు చేశారు. ఇప్పటికే చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత కరెంట్‌తో పాటు అర్హులైన వారికి 25వేల రూపాయాలను ప్రభుత్వం అందించి ఆదుకుంటున్నట్టు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎడి విజయానంద్, ఎఇ పృద్వీరాజ్, మాజీ నెడ్‌క్యాప్ ఛైర్మన్ ఆర్‌డి ఏకాంబరం, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల వాసు, తహశీల్దారు భార్గవి, డిప్యూటీ ఎంపిడిఓ ప్రసన్న, వెలుగు ఎపిఎం ధనంజయులురెడ్డి, ఆర్ఐ అంజనమ్మ. మాజీ వైస్ ఎంపిపి టి సుబ్రమణ్యం, అచ్చుకట్ల హరి, మునిబాబు, ఎం మునెయ్య, సిఎంఆర్‌సి మునస్వామి, శ్రీనివాసులు, కేశవులు, వెంకటేశం, గుణశేఖర్, కుమార్, మునిప్రసాద్, మోహన్, బాలాజీ, వెంకటేశం, జయరాం, సొరకాయులు తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, RECHARLA CHITTEMMA, W/o RECHARLA VISWANADHAM NAIDU, aged 61 years, resident of 11-77, Krishnapuram Post and Village, Mogarala, Damalcheruvu, Pakala Mandal, Tirupati District, Andhra Pradesh - 517152, declare that RECHARLA CHITTEMMA, RACHARLA CHITTEMMA and R. CHITTEMMA refer to one and the same person, namely RECHARLA CHITTEMMA, vide affidavit dated 05.08.2026 sworn before Notary G. Guruswamy Naidu. All concerned may note.
(Ro.No.18483)

★ I, RECHARLA VISWANADHAM NAIDU, S/o Recharla Venkataiah Naidu, aged about 66 years, resident of 11-77, Krishnapuram Post and Village, Damalcheruvu, Pakala Mandal, Tirupati District, Andhra Pradesh-517152, hereby declare that RECHARLA VISWANADHAM NAIDU, RACHARLA VISWANADHAM NAIDU, RECHARLA VISWANADHA NAIDU, RECHARLA VISWANADHAM, REJALLA VISWANADHAM NAIDU, REJERLA VISWANADHAM NAIDU and R. VISWANADHA are different spellings/variations of my name and refer to one and the same person, namely RECHARLA VISWANADHAM NAIDU, vide affidavit dated 05.08.2026 sworn before Notary G. Guruswamy Naidu. All concerned may kindly note.
(Ro.No.18485)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఐ పార్టీ పోరాటం

తడ ఆగస్టు 7 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ నాయకత్వంతో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికై వాడ,వాడలా పాదయాత్ర జరుపుతున్నారు అందులో భాగంగా శుక్రవారం తడ మండలం కారూరు గ్రామంలో పాద యాత్ర నిర్వహించారు అక్కడ ప్రజలను చైతన్యపరిచి వారి ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఈనెల 14వ తేదీ సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయం వద్ద జరుగు నిరసన పోరాటానికి తరలి రావలసిందిగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా దేశాన్ని పాలించే నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల కష్టాలను విస్మరించిందని అదేవిధంగా ఎన్నికలలో ఇచ్చిన హామీలైన ఉపాధి సంక్షేమం సుపరిపాలన లాంటి మెరుగైన పాలన అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని. ఈ హామీలను గాలికి వదలేసిందని దేశంలో నిరుద్యోగులు విపరీతంగా పెరిగిపోయారని నిత్యావసర వస్తువుల ధరలు కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ప్రజలకు విద్య, వైద్యం అందని ద్రాక్ష పండులాగా తయారైందని, పోరాడి సాధించుకున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేసారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా సాధికారత పేరుతో ఊకదంపుడు దండి పాలకులు వారి యెడల వివక్షత జరుగుతున్న విషయాన్ని గుర్తించలేకపోవడం శోచనీయమని తెలిపారు. దేశంలో రైతులు తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో అప్పులపాలై వ్యవసాయాన్ని వదిలి వలస కూలీలుగా మారుతున్నారని దీనిపై ఎన్ని ఆందోళనలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కుమార్ జిల్లా సమితి సభ్యులు శ్రీనివాసులు నియోజకవర్గ సమితి సభ్యులు రమేష్, సిహెచ్ రజిని, బి.రమేష్, రవి,జీవ, రాము, రవణ మునిస్వామి రెడ్డి, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీపార్వతీ దేవికి శాకాంబరి అలంకారం

సూళ్లూరుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త: సూళ్లూరుపేట లోని శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానంలో వెలసి ఉన్న శ్రీ పార్వతీ దేవి అమ్మవారికి ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం అమ్మవారికి శాకాంబరి అలంకారాన్ని చేసి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. దాతల సహకారంతో అమ్మవారికి వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అలంకారాన్ని భక్తులకు కన్నుల విందు చేసేలా చేశారు. దేవస్థాన చైర్మన్ తాటిపర్తి ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు పేటేటి సునీల్ కుమార్ శర్మ సారధ్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

సూళ్లూరుపేటలో ఆడికృతిక వేడుకలు

సూళ్లూరుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలో ఆడికృతిక పర్వదినాన్ని పురస్కరించుకొనివివిధ దేవాలయాల్లో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానంలో వెలసి ఉన్న వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు సమర్పించిన పాలు వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో స్వామివారికి అభిషేకాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అర్చకులు సునీల్ కుమార్ శర్మ శాస్త్రయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ తాటిపర్తి ఆదినారాయణరెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.మురళీకృష్ణ దంపతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లిపాలే శిశువుకు శ్రీరామరక్ష

తడ,ఆగస్టు 7 ప్రభాతవార్త: తల్లిపాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంచుతుందని బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు బిడ్డకు అందించవచ్చునని అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ నారాయణమ్మ చిన్నపిల్లల తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. సూళ్లూరుపేట స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తడ దళితవాడ అంగన్వాడి కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. పిల్లలు ఆరోగ్యకరంగా శక్తివంతంగా ఎదగాలి అంటే తల్లిపాలు ఎంతో ముఖ్యమని గర్భిణీలు బాలింతలు సమతుల్యమైన ఆహారం వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ నారాయణమ్మ సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది గర్భవతులు బాలింతలు చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ వెల్లడించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో సమావేశం మందిరంలో నిర్వహించిన సివి ఏపీ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని సాధ్యమైన త్వరగా వాటికి పరిష్కారం చూపడమే తన ముఖ్య ఉద్దేశమని ఆమె చెప్పారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యల సంబంధించి వచ్చిన 45 అర్జీలను ఆమె పరిశీలించి సంబంధిత అధికారులను సమస్యలను పరిశీలించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్సి ఎస్ కిషోర్, వివిధ శాఖల చెందిన అధికారులు పాల్గొన్నారు.

చేనేత సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి వుంది : ఎమ్మెల్యే, భానుప్రకాశ్

పుత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త : చేనేత కార్మికుల సంక్షేమం, అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కట్టుబడి వున్నారని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్, పుత్తూరు మాజీ ఎంపిపి గంజి మాధవయ్య నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత రంగ అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నేతన్న సేవా పథకం ద్వారా రాష్ట్రంలో 71,536 చేనేత కుటుంబాలకు ప్రతి ఏడాది ఒక్కొక్క కుటుంబానికి రూ. 25,000 వేలు చొప్పున రూ. 179 కోట్ల ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. నగరి నియోజకవర్గం పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో 125, ఉత్తరపు కండ్రిగలలో5, నగరి మండలం మాంగాడులో 30 చేనేత కుటుంబాలకు సహాయం అందిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. మంగళగిరి నియోజకవర్గం నుంచి గెలిచిన దగ్గర నుంచి నారా లోకేష్ చేనేత కుటుంబాల కష్టాలను గుర్తించారని, చేనేత రంగ అభివృద్ధి, చేనేత కుటుంబాల సంక్షేమ ఆవశ్యకతను గుర్తించి వారి కోసం పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. తొలి నుంచి పద్మశాలి కులస్థులు తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్నారని చెబుతూ, భవిష్యత్‌లో కూడా ఆ ఆదరణ కొనసాగించాలని కోరారు. గంజి మాధవయ్య మాట్లాడుతూ ఇప్పటికే 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్ సదుపాయం కల్పిస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నేతన్న సేవా పథకం ద్వారా ప్రతి ఏడాది రూ. 25,000 అందించడం బట్టి చేనేత రంగం, కుటుంబాల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి స్పష్టమవుతోందన్నారు. చేనేత కార్మికులకు ప్రతి నెల 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. అనంతరం లబ్దిదారులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో తడుకు సింగిల్ విండో ఛైర్మన్ కరుణా యాదవ్, రూరల్ పార్టీ అధ్యక్షుడు అరవ బాలాజీ, మాజీ ఎంపిటిసి కోట గజపతి తదితరులు పాల్గొన్నారు.

పాకాల మండలం ఊట్లవారిపల్లిలో...

వైభవంగా ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు

-స్వామివారి పాలాభిషేకం, కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, పుష్ప పల్లకి సేవలు

- స్వామివారిని దర్శించుకున్న చిత్తూరు జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే పులివర్తి

పాకాల, ఆగస్టు 7 ప్రభాతవార్త : పాకాల మండలం ఊట్లవారిపల్లి గ్రామంలో వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి 78వ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం నుండి రాత్రి వరకు స్వామివారికి వివిధ రకాల విశేష పూజలు, సేవా కార్యక్రమాలను ఆలయ కమిటీ, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాలకావడి పాలాభిషేకం: ఉదయం పాలకావడి, పాలాభిషేక సేవలు వైభవంగా నిర్వహించారు. ఈ సేవకు కోరా రామాంజులు నాయుడు, వారి కుమారుడు కోరా సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు (ఊట్లవారిపల్లె) ఉభయదారులుగా వ్యవహరించారు. కళ్యాణోత్సవం: ఉదయం నుండి మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో స్వామివారి కళ్యాణోత్సవం కన్నులపండుగగా సాగింది. ఈ కార్యక్రమానికి ఆలయ మాజీ ఛైర్మన్ స్వర్గీయ టి. భాస్కర్ రెడ్డి కుమారుడు టి. సుబ్రహ్మణ్యం రెడ్డి (అడ్వకేట్), టి. రమాదేవి దంపతులు (ఊట్లవారిపల్లె) ఉభయదారులుగా వ్యవహరించాగా కళ్యాణోత్సవంలో చలపతి రాజు, గౌరీ శంకర్ రాజు దంప తులు, అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సోంపల్లి చంద్రశేఖర్ నాయుడు, ఆలయ ఈఓ నూరే యువరాణి చేతుల మీదుగా కళ్యాణోత్సవంల జరిగింది రాత్రి స్వామివారి ఊంజల సేవ రమణీయంగా జరిగింది. దీనికి ఆముదాలపాకుల ఆదికేసవులు నాయుడు, ఆముదాలపాకుల శ్రీహరినాయుడు (ఆలయ మాజీ ఛైర్మన్, బైనపల్లి) దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు.

పుష్ప పల్లకి సేవ:

రాత్రి స్వామివారి పుష్ప పల్లకి సేవ భక్తజన సందోహం నడుమ కన్నులపండువగా సాగింది. ఈ సేవకు అంగులకుర్తి మోహిని కుమార్ నాయుడు దంపతులు (మొరవపల్లి, చంద్రగిరి మండలం) ఉభయదారులుగా వ్యవహరి ంచారు. రాజకీయ, అధికార ప్రముఖుల దర్శనాలు: ఈ ఉత్సవాల సందర్భంగా చిత్తూరు జిల్లా ఎస్పీ త్రిషాద్ డుడి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, వారి తనయుడు పులివర్తి వినీల్, ఆలయ కమిటీ సభ్యులు మరియు అధికారులు ఎస్పీ దంపతులకు ఘన స్వాగతం పలికి దగ్గరుండి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం ఇప్పించి, స్వామివారి తీర్థప్రసాదాలు, జ్ఞాపికను బహుకరించి గౌరవించారు. ఈ బ్రహ్మోత్సవాలలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

డిఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలి

వైసిపి డిమాండ్

పుత్తూరు(నగరి), ఆగస్టు 7 ప్రభాతవార్త : మెగా డిఎస్సీ లో జరిగిన అక్రమాలపై సిబిఐతో సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైసిపి డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు శుక్రవారం నగరి పట్టణంలో ఓంశక్తి ఆలయం ఎదురుగా వైఎస్సార్ విగ్రహం వద్ద వైసిపి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డిఎస్సీ లో పూర్తి స్థాయిలో విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలన్నారు. డిఎస్సీ నిర్వహణలో అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. దీక్షలో మునిసిపాలిటీ, రూరల్ మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంకుమ అలంకరణలో కరుమారియమ్మ

తిరుపతి,ఆగస్టు 7ప్రభాతవార్త: తిరుపతి తిలక్ రోడ్డులోని కరుమారియమ్మ దేవాలయంలో జరుగుతున్న ఆడి నెల మహోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగుతున్నాయి. నాల్గవ శుక్రవారం సందర్భంగా అమ్మవారు ప్రత్యేక కుంకుమ అలంకరణలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి, కుంకుమతో సుందరంగా అలంకరిం చారు. కుంకుమతో అలంకరించిన అమ్మ వారి రూపాన్ని దర్శించేందుకు వందలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి అనుగ్రహాన్ని కోరుకున్నారు. మహిళలు సంప్రదాయబద్ధంగా పొంగలి సమర్పించి, నైవేద్యాలు అర్పించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తులకు అన్న ప్రసాదాలు రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, ఆలయ పూజారి వేలాయుధం, రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్, సభ్యులు లోక ప్రభాకర్ నాయుడు,, పేరియర్ స్వామి రామ్ కుమార్, తులసి రామ్ నాయుడు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, పోలే జనార్దన్ రెడ్డి, మునినాథ రెడ్డి, సుశీల, హరి కుమారి ఆలయ కమిటీ సభ్యులు బాలాజీ, హరి కుమారి, మునిరాజా, వెంకట ముని, దేనా,గుణశేఖర్, మాధవ, వెంకటేశ్వర్లు ఆనంద, సుబ్రహ్మణ్యం, బాబు, రేవతి, ఉషారాణి, అల్లిరాణి, గాలం కాంచనమ్మ, కుమారి, గీతమ్మ, ప్రియాంక, ద్రాక్షాయని, ప్రతిభ పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ.



వెంకటగిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త : చేనేత కళాకారులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వెంకటగిరి పట్టణంలోని ఒక కళ్యాణ మండపంలో చేనేత కళాకారులతో సమావేశం నిర్వహించారు. చేనేత కార్మికులకు గత ప్రభుత్వాలు వెంకటగిరి పట్టణంలో 900 మందికి మాత్రమే ఇస్తుండగా కూటమి ప్రభుత్వం 1900 మందికి 25 వేల రూపాయలు లెక్క ఇస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాల్లో చేనేత కార్మికులను పట్టించుకోలేదని విమర్శించారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు తెలిపారు. పట్టులో కూడా సబ్సిడీ కార్మికులకు ఇస్తున్నట్లు తెలిపారు. చేనేత కార్మికులకు సబ్సిడీ ధరలతో మగ్గాలు కూడా ఇచ్చినట్లు చెప్పారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం పాల్పడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలన్నిటిని పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. చేనేత కార్మికులకు చెక్కులను అందజేశారు. సమావేశాలు ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నీనో ప్రభావం నుండి నిమ్మ తోటలను రక్షించుకోవాలి

- నిమ్మ చీని పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ ఎం రామయ్య.



బాలాయపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త: ఎల్‌నీనో ప్రభావం నుండి రైతులు నిమ్మ తోటలో రక్షించుకోవాలని పెట్లూరు చీని పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ ఎం రామయ్య తెలిపారు. మండలంలోని యాచవరం గ్రామంలో నిమ్మ తోటల రైతులకు ఎల్ నినో ప్రభావం నుండి రక్షించుకునే సూచనలను తెలియజేశారు. నిమ్మ చెట్ల మొదళ్లలో వరిగడ్డిని వేసి, డ్రిప్ ద్వారా నీటిని అందించాలని సూచించారు. జిగురు అట్టలను అక్కడక్కడ ఎకరాకు 12 చొప్పున అమర్చాలని సూచించారు. అలసందులు మినుము మొదలగు వాటిని గుళికలుగా మార్చి భూమిలో వెదజల్లాలని తెలిపారు. వాన పాముల వృద్ధి చెంది వర్షాలు వచ్చినప్పుడు మొలకెత్తి పంట సారాన్ని పెంచి అధిక దిగుబడులను ఇస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్యామ్ సుందర్ రెడ్డి, ఎఫ్ఎంటి పెంచలయ్య, కె ఆర్ పి వెంకటేశ్వర్లు, లీడ్ ఫార్మర్లు అనిత, లలిత తదితరులు పాల్గొన్నారు.

సూళ్ళూరుపేట డివిజన్

ఒంగోలు రోటరీ క్లబ్ సహకారంతో... పేదలకు తోపుడు బండ్ల పంపిణీ

సూళ్లూరుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త: రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ వారి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనందించడం లక్ష్యంగా నిర్వహించిన కార్యక్రమంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదగా తోపుడు బండ్లను,వీల్ చైర్లు, ఇస్త్రీ పెట్టెలను అందజేశారు. స్థానిక సీఐఎం మురళీ కృష్ణ ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ సహకారంతో అందజేసిన పలు ఉపకరణాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పేదలకు ఐదు మందికి తోపుడు బండ్లు ఇద్దరు రజకులకు ఇస్త్రీ పెట్టెలు, ఐదు వీల్ చైర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సెంట్రల్ రోటరీక్లబ్ మాజీ అధ్యక్షులు కొంగంటి గోపాలకృష్ణ, రావిపాటి శ్రీనివాసరావు, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ కేజీ కిషోర్, పి మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు రేడియం జాకెట్ల పంపిణీ

సూళ్లూరుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త: మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రశాంత్ సూళ్లూరుపేట సంగతులు వారి సహకారంతో అందజేసిన రేడియం జాకెట్లను స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రత ఎంతో ముఖ్యమన్నారు. ఈ రేడియం జాకెట్లు తెల్లవారు జామున, రాత్రి సమయాల్లో విధులు నిర్వహించే కార్మికులకు ఉపయోగపడతాయని అన్నారు. అలాగే సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని వాణిజ్య ప్రాంతాలలో మున్సిపాలిటీ వారు ప్రత్యేకంగా రూపొందించిన ప్లాస్టిక్ బాటిల్ నమూనాలోని చెత్త కుండీలో ప్లాస్టిక్ వేస్టేజ్ చెత్తని వేయాలని మున్సిపల్ కమిషనర్ కే చిన్నయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకు తోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ ఎజీ కిషోర్, మాధవ నాయుడు, దేవా రెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలపై ఐక్య పోరాటం అవసరం

సూళ్లూరుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటం చేయవలసిన అవసరం ఉందని దక్షిణ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో హోంలో సూళ్లూరుపేట దక్షిణ రైల్వే పెన్షనర్స్ యూనియన్ సమావేశాన్ని నిర్వహించారు. పెన్షనర్లు ఎదుర్కొం టున్న వివిధ సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా వాలి డియేషన్ యాక్ట్, ఎనిమిదవ కేంద్ర వేతన సంఘం పరిధిలో పెన్షన్ అంశాలను అజెండాలో చేర్చకపోవడం, పెన్షన్ ఫండ్ కాంట్రిబ్యూషన్ డిఏ 50 దాటిన నేపథ్యంలో దానిని బేసిక్ పెన్షన్లు విలీనం చేయడం, ఇంటరిమ్ రిలీఫ్ తదితర అంశాలను ప్రస్తావించారు. ఈ సమస్యలను సాధించుకునేందుకు, ఈ నెల 19వ తేదీన ఎన్సిసిపిఎ ఇచ్చిన పిలుపును బలపరుస్తూ పెన్షనర్లందరూ నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

బాపూజీ కాలనీలో టిడిపి ఇంటింట ప్రచారం

సూళ్లూరుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని బాపూజీ కాలనీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వ రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కూటమి పార్టీల నాయకులతో కలిసి శుక్రవారం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల లోనే అన్ని హామీలను అమలు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో పరుగులు తీస్తుందని ఆమె వెల్లడించారు. బాపూజీ కాలనీలో ఇంటింట ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు. ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి త్వరితగతిన వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల కల్పనలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ ఎజీ కిషోర్, కొమరంజేరి శ్రీధర్, పి మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు వారోత్సవాలు

దొరవారిసత్రం, ఆగస్టు 7 ప్రభాతవార్త : దొరవారిసత్రం మండలం తిరుపతి జిల్లా శుక్రవారం తల్లంపాడు అంగన్వాడి కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సిడిపిఓ మాట్లాడుతూ పిల్లలకు ప్యాకెట్ పాలు కంటే తల్లిపాలు ఎంతో ఆరోగ్యమని, పౌష్టికమైన ఆహారం పెట్టాలని గర్భం దాల్చినప్పటి నుంచి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఆహార అలవాట్లు పై సూచనలు సలహాలు ఇచ్చారు. సూపర్వైజర్ జ్యోతి కిరణ్ మహిళా పోలీస్ అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు

ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్

పుత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త : అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. మునిసిపాలిటీలోని 18వ వార్డు పరిధిలో శుక్రవారం జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని పొందిందని తెలిపారు. అనంతరం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి మహిళలకు అందించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి పనిచేసిన బలిజ కులస్తులను గుర్తించాలి

- గ్రేటర్ రాయలసీమ బలిజ మహాసభ కన్వీనర్ చెన్ను శివప్రసాద్

తిరుపతి హెల్త్, ఆగస్టు 7 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ శాసనసభ పార్లమెంటు ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన,బిజెపి,అభ్యర్థుల విజయం కోసం పని చేసినటువంటి బలిజ సామాజిక వర్గం నాయకులను గుర్తించాలని గ్రేటర్ రాయలసీమ బలిజ మహాసభ కన్వీనర్ చెన్ను శివప్రసాద్ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాయలసీమ బలిజ సమాలోచన సభ శనివారం ఉదయం హోటల్స్ సింధూరి పార్కు నందు జరుగనున్నదని తెలిపారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి, కూటమి విజయానికి కృషి చేసిన బలిజ కులస్తులకు పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో మరియు నామినేటెడ్ పదవుల్లో, మేయర్,డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్, జడ్పీ చైర్మన్, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీ, సర్పంచ్,స్థానాల్లో జనాభా నిష్పత్తి మేరకు కనీసం 10 స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీ కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎర్రా నవీన్, కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు డా కరుణానిధి, సి.రిటైర్డ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, మైలు రాము, అడ్వకేట్ కే వరదరాజులు, పీవీటి మధుసూదన్, డాక్టర్ జి ఎస్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.